



మాట్లాడుతున్న డిఇఒ రంగారెడ్డి

మహాపాదయాత్రలో ప్రజలు కలిసి రావాలి

- జిల్లా వ్యాప్తంగా సిపిఎం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - విలేకరులు

ఈనెల 26 నుంచి 31వరకు నిర్వహించే మహాపాదయాత్రను, 31న కలెక్టరేట్ ముందు మహాధర్నాను జయప్రదం చేయాలని , కర్నూలు, ఓర్వకల్లు, తుగ్గలి, సి.బెళగల్ పత్తికొండ మండలాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారజాతాలు, జీపుజాతాలు, పాదయాత్రలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ ప్రచార జాతాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది.

కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరం 19 వర్డు చెక్‌పోస్టు నుండి సోమిశెట్టి నగర్, రెవెన్యూకాలనీ, గణేష్ నగర్, ఫోర్త్ క్లాస్ కాలనీల మీదుగా పాదయాత్ర కొనసాగింది. సిపిఎం వార్డు శాఖ కార్యదర్శి బి.రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన పాదయాత్రనుద్దేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, నగరకార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు, సి. హెచ్.సాయిబాబాలు మాట్లాడుతూ సిపిఎం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాపాదయాత్రను ఈనెల 26వ ఆదోని నుండి ప్రారంభించి 31వ తారీఖున కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంవరకు సాగుతుందన్నారు. కలెక్టరేట్ ముట్టడికార్యక్రమం ఉంటుందన్నారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివద్ధి చెందాలంటే జిల్లాలో పెండింగు ప్రాజెక్టులు పూర్తి చేయాలని, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, సాగు, తాగునీటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధి కోసం రూ. పదివేలకోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు ఎస్. హుస్సేన్‌బాష, సుబ్బరాయుడు, నరసింహ, శివకృష్ణ, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమల స్థాపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహా పాదయాత్రను , జిల్లా కలెక్టరేట్ ముందు ఈనెల 31వ నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయడానికి మండలంలో జీపు జాతా మండల కార్యదర్శి బి నాగన్న అధ్యక్షతన గురువారం రెండో నిర్వహించారు. జి.రామకృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ జిల్లా నుండి ప్రధానమంత్రి రాష్ట్రపతి కేంద్ర మంత్రులు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు పొందినా జిల్లా అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26 నుండి 31 వరకు ఆదోని నుండి కలెక్టరేట్ వరకు మహా పాదయాత్ర జయప్రదం చేయాలని కోరారు.

పత్తికొండ: మహా పాదయాత్రలో ప్రజలు కలిసి రావాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ పేర్కొన్నారు. పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి సిపిఎం జీపు యాత్ర సాయంత్రం చేరుకున్నది. సిపిఎం నాయకులు గ్రామంలోని బస చేయనున్నారు వీరశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, చెరువుకు తూము ఏర్పాటు చేయాలని, హోసూర్ నుండి పెద్దహుల్తి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలలో రైతులు కార్మికులు విద్యార్థులు పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు ప్రజా సంఘ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మండల నాయకులు గంగన్న, దస్తగిరి, వెంకటేశ్వర్లు, సురేంద్ర, రాజశేఖర్, మస్తాన్ పాల్గొన్నారు.

సి బెళగల్ : మండలంలోని నదీతీరం వెంట బీటీ రోడ్డు ఆనవాలు ఎక్కడ అంటూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోహన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రెండో రోజు సిఐటియు కోడుమూరు నాయకులు ఈరన్న, బెళగల్ హమాలీ నాయకులు అక్బర్, ఖాజా, సోము, రాముడు, జైలు, జగన్, లడ్డు, ఇలా పలువురితో జీపు జాతా కార్యక్రమం చేపట్టి నదీతీరం వెంట పర్యటించారు. రోడ్లు బురద కుంటలను తలపిస్తున్నాయని, రాకపోకలు నరకయాతనగా మారినట్లు ప్రజాభిప్రాయాల మేరకు పాలకులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. బస్సులు కూడా రావడం లేదని ఆర్‌టిసి సేవలు 40 ఏళ్లు వెనక్కు వెళ్ళాయని, అనేక సమస్యల పరిస్కారం కోసం ఈనెల 26 నుండి 30 వరకు పాదయాత్రలో పాల్గొనాలన్నారు.



పాదయాత్రనుద్దేశించి మాట్లాడుతున్న రాధాకృష్ణ



పాదయాత్రనుద్దేశించి మాట్లాడుతున్న రామకృష్ణ

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- డిఇఒ రంగారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రస్తుతం వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి పేర్కొన్నారు. నగర శివారులోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు నిర్వహించిన పది రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయిని, కార్పొరేట్ తరహా విద్యను అందించాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన అన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన బోధనా అంశాలను ఐఎఫ్‌పి ప్యానెల్ లో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులకు సులభతరంగా ఐఎఫ్‌పి ప్యానల్ ద్వారా బోధన పద్ధతులను సమకూర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పుల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఎఫ్‌పి ప్యానెల్స్ ద్వారా విజ్ఞానాన్ని అందించేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఈ ప్యానల్ ద్వారా బోధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌జిఎఫ్ కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ పేద, బడుగు వర్గాలకు చెందిన విద్యార్థులు చదివే సర్కారి పాఠశాలలో రూ.కోట్లు వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వం ఐఎఫ్‌పి లను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లను డిఇఒ అభినందించారు. కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్లుగా వ్యవహరించిన వ్యాయామ ఉపాధ్యాయులు ముల్లా మహమ్మద్ బాష, పరమేష్ ,వెంకటేష్‌తో పాటు.. టీచర్లకు శిక్షణ ఇచ్చిన మాస్టర్ ట్రైనర్లు ఎం.ఆనంద్, ఎం.మహేష్,డాక్టర్ రాజశేఖర్ ,డాక్టర్ షంషీర్ ,డాక్టర్ రమేష్, డాక్టర్ అభినయవుద్దీన్, రవిశంకర్ రెడ్డి, డాక్టర్ ఎస్ఎం శశిధర్, వై పద్మశ్రీనాథ్ రెడ్డి, ఎస్‌వి గరిటారెడ్డి ,పి సురేష్ బాబు, జె.మహిన్, వి.జ్యోతి, కె.సుధాకర్, బి అరుణ్ కుమార్, కె.హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేయండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రక్తహీనతతో బాధపడుతున్న వారికి మెరుగైన పౌష్టికాహారాన్ని అందజేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఆయన విజయవాడలో నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 10నుంచి 19 సంవత్సరాల వయస్సు వారిలో రక్తహీనత ఉన్నవారికి గోరుముద్ద వంద శాతం అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడిబయట ఉన్న వారికి కూడా పూర్తి స్థాయిలో సంపూర్ణ పోషణ అందజేయడంతో పాటు గర్భిణీ స్త్రీలకు కూడా ఇంటికే రేషన్ అందించడం ద్వారా రక్తహీనతను పూర్తిగా నియంత్రించే అవకాశం ఉంటుందన్నారు. ఎదుగుదల లోపం, బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో కూడా విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందజేయాలన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకురేలా చూడాలన్నారు. జిల్లాలో రెండు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు స్థల సేకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 4జీ టవర్స్ ఏర్పాటు నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న భూ కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జెసి నారపురెడ్డి మౌర్య

విఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలి

- తహశీల్దార్ కార్యాలయాల ఎదుట దీక్షలు

ప్రజాశక్తి-తుగ్గలి

ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 20, 21 తేదీలలో అన్ని మండలాల్లో వీఆర్‌ఏల సమస్యల పరిష్కారంకోసం దీక్షలు చేపడుతున్నట్లు విఆర్‌ఎల డివిజన్ అధ్యక్షులు రమేష్ అన్నారు. గురువారం మండల తుగ్గలి తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సిపిఎం జిల్లా నాయకులు వీరేష్, మండల కార్యదర్శి శ్రీరాములు సంఘీభావం (ప్రకటించారు. విఆర్‌ఎల సంఘం డివిజన్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే విఆర్‌ఎలకు పే స్కేల్ వర్తింప చేస్తామని, వన్ టైం సెటిల్‌మెంట్ కింద 60 సంవత్సరాలు దాటిన ప్రతి వీఆర్‌ఏ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, వీఆర్‌ఏలకు విఆర్‌ఓలుగా ప్రమోషన్ కల్పిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. . అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయిన ఇంతవరకు వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించలేం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీ ఏ, డి ఏ ,లు నిలుపుదల చేసి ఒక్కో వీఆర్‌ఏ తో రూ.19 వేలు రికవరీ చేశారనిఅన్నారు. ఎగ్జామ్ లేకుండా గ్రేడ్ వన్ విఆర్‌ఓలుగా ప్రమోషన్లను ఇస్తామని చెప్పి మాట తప్పుతున్నారని అన్నారు. సమస్యలను పరిష్కరించ పోతే ఆగస్టు 7,8 తేదీలలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు దీక్షలు కొనసాగుతాయి, ఆగస్టు 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేస్తామ హెచ్చరించారు. ఈ దీక్ష లో విఆర్‌ఏ లు రంగన్న, హంపయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : వీఆర్‌ఎలకు కనీస వేతనం రూ.25000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం ఓర్వకల్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఎలు దీక్షలు చేపట్టారు. దీక్ష కార్యక్రమానికి విఆర్‌ఏ మండల సంఘం అధ్యక్షుడు కె.ధనుంజయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి. శ్రీధర్ మండల కార్యదర్శి ఎస్. షాజహాన్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా సిఎం వైఎస్‌జగన్ ఇచ్చిన హామీ అమలు కాలేదని అన్నారు . నాలుగేళ్లుగా విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు ప్రభుత్వ పెద్దలకు విన్నవించినా ఫలితం శూన్యమని అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక విఆర్‌ఎలకు ఒక్క రూపాయి జీతం పెంచకపోగా ఉన్నటువంటి డిఎను కూడా కోత విధించిందని అన్నారు. నామినిగా పనిచేస్తున్న ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, మధు, శేఖర్, వెంకట్ రాముడు, జయన్న , ఇస్మాయిల్ వెంకటేశు, మధు, కాంతన్న ఆంజనేయ, కోటమ్మ , తదితర గ్రామాల విఆర్‌ఎలు పాల్గొన్నారు.



తుగ్గలిలో మాట్లాడుతున్న నాయకులు



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

స్మార్ట్ సిటీగా కర్నూలు : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని నగరాన్ని స్మార్ట్ సిటీగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అన్నారు. కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ పరిశీలించారు. కర్నూలును స్మార్ట్ సిటీగా తయారు చేసేందుకు తాము కృషి చేస్తున్నామని అన్నారు. కర్నూలు స్మార్ట్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ తెలిపారు. పనులను నాణ్యతతో మరింత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒకటవ వార్డు కార్పొరేటర్ షాషావలి, వైసిపి నాయకులు మహేష్, ముఖ్య నాయకులు షేక్షావలి మున్సిపల్ అధికారులు ఉన్నారు.



నాణ్యమైన ఆహారం అందించండి : డివిఎంసి సభ్యులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరం, ఇందిరాగాంధీ నగర్‌లోని ఎస్‌సి, ఎస్‌టి బాలుర కళాశాల ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డివిఎంసి) సభ్యులు కాకర్ల శాంతికుమార్, రవి శాస్త్రి, రమేష్ బాబు అన్నారు. గురువారం సదరు వసతి గృహ అధికారి వెంకట్ రెడ్డితో కలసి హాస్టళ్లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో ఆహారం బాగుందా సంబంధిత వార్డెన్ మీకు సంబంధించి ప్రభుత్వం నుంచి రావలసినవి అన్ని ఇస్తున్నారా? వార్డెన్ అందుబాటులో ఉన్నారా? అని అడిగి తెలుసుకున్నారు. వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన ఆహారం అందించాలని వసతి గృహ అధికారికి సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

స్వచ్ఛభారత్ అంటే ఇదేనా...?

-గుంపులుగా సంచరిస్తున్న పందులు -లక్ష్మీనగర్‌లో పారుతున్న మురుగునీరు
-పలుమార్లు విన్నవించినా పట్టని కార్పొరేషన్ అధికారులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరం లక్ష్మీనగర్‌లో పందులు గుంపులు, గుంపులుగా సంచరిస్తున్నా కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. లక్ష్మీనగర్‌లో మురుగునీరు ప్రవహించి దుర్వాసన వెదజల్లుతోందని ఇప్పటికే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దానికి తోడు పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. స్థానికులు పలుమార్లు ఈసమస్యను ప్రజాప్రతినిధులకు, కార్పొరేషన్ అధికారులకు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు వెడల్పయిన రోడ్లు, శుభ్రతకు మారుపేరుగా ఉన్నా లక్ష్మీనగర్ 24వ వార్డు ఇప్పుడు మురుగు కూపాన్ని తలపిస్తోంది. మరి స్వచ్ఛ సర్వేక్షన్ ..స్వచ్ఛభారత్ ఎక్కడ....ప్రచారానికే పరిమితమా? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్లు లెవలింగ్ లేక డ్రెయినేజీ కాలువల లైనింగ్, లెవలింగ్ లేకపోవటం కారణంగా 23, 25 వార్డు మురుగు నీటి కాలువలను అండ్ డ్రెయినేజీ కాల్వకు లింక్ చేయటం వల్ల చిన్ని పాటి వర్షానికే ఎక్కడ చూసినా మురుగా నీరే కనబడుతుంది. గౌసియా కాంప్లెక్స్ వెనక లైన్లలో,ఫ్రెండ్స్ హోటల్, చిట్టెమ్మ బంకు, పాలకొట్టల వీధిలో,నారాయణ కోచింగ్ సెంటర్ ఎడమ రోడ్ ,ముందు రోడ్ చివర, అబ్దుల్‌గని లైన్ ,పక్కన ఉన్న రెండు లైన్లు, డైమండ్ సలాం ఇంటి ముందు రోడ్, రామకృష్ణ స్కూలుకు వెళ్లే రోడ్ లో మురుగు , బురద అర్ధ ఇంచు నుండి 6 ఇంచుల వరకు ఉంటుంది . దీనికి తోడు సుద్దవాగు నుండి వచ్చే మురుగు నీటికి తోడు గణేష్ నగర్ డ్రైనేజీ కాలువలను సుద్దవాగులో కలపటం గమనిస్తే కార్పొరేషన్ అధికారులు భవిష్యత్తులో శ్రీరామ నగర్ , లక్ష్మీనగర్ ను పరిశుభ్రంగా ఉంచే ఆలోచన లేదని అర్ధమవుతోంది. ఇటీవల కుక్క స్వైరవిహారం చేసి సుమారుగా పదిహేను మందికి పైగా కరిచాయి. నేడు పందులు వార్డు లో ర్యాలీలుగా వెళ్తున్నాయి. కార్పొరేషన్ అధికారులు, అధికార పార్టీ ఎమ్మెల్యే, వార్డు కార్పొరేటర్ ప్రేక్షగా పాత్ర వహిస్తున్నారు. ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించక పోతే వార్డు ప్రజలు దుర్వాసనతో అనారోగ్యాలతో హాస్పటల్ పాలుకావాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం వార్డు నాయకులు పలుమార్లు, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చినా స్పందించలేదు. ఇప్పటికైనా పరిష్కరించకపోతే వర్షాకాలం మరింత మురుగు పేరుకు పోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. రోడ్లు లెవలింగ్ లేక డ్రైనేజీ కాలువల లైనింగ్,లెవలింగ్ లేకపోవటం 23, 25 వార్డు మురుగు నీటి కాలువలను యుటి డ్రెయినేజీ కాల్వకు లింక్ చేయటం వల్ల చిన్ని పాటి వర్షానికే ఎక్కడ చూసినా మురుగు నీరు రోడ్లపై దర్శనమిస్తుంటాయి.



గుంపులుగా సంచరిస్తున్న పందులు

తుది ఓటర్ల జాబితా కోసం ఇంటింటి సర్వే

రాజకీయ పార్టీలతో కమిషనర్ సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గుర్తింపుపొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ కోరారు. గురువారం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ ఎన్నికల ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు.భారత ఎన్నికల సంఘం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లోక్ సభ, శాసన సభ స్థానాలకు జరుగనున్న 2024-సాధారణ ఎన్నికలకు అవసరమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యాచరణ ప్రణాళిక షెడ్యూల్ జారీ చేశారు. ఈమేరకు ఇంటింటి సర్వే , ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం - 2024 విజయవంతంగా సాగేందుకు , ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు గుర్తింపుపొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని, ఈ ప్రక్రియలో వారు కూడా భాగస్వామ్యుల అయ్యేలా తమ బూత్ స్థాయి ఏజంట్లను నియమించు కోవాలన్నారు. సదరు బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి వారి కార్యాలయానికి సమర్పించాలని, ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో ఏమైనా ఇంటినెంబర్లు , ఓటర్ల వయసు, పుట్టినతేదీలు , ఒకే ఇంటిలో ఎక్కువ మొత్తంలో ఓటర్లు ఉండుట లాంటి పొరపాట్లను గమనించిన యెడల వాటిని సంబంధిత బిఎల్‌ఒ, ఇఒఆర్‌ఐ ,ఇఆర్‌ఒ, జిల్లా ఎన్నికల అధికారిదృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో కర్నూలు పట్టణ తహశీల్దార్ విజయశ్రీ , నగర పాలక టౌన్ ప్లానింగ్ విభాగాధిపతి మోహన్ కుమార్ , అధికారులు గుర్తింపుపొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న మిషనర్ భార్గవతేజ



బురద నీటితో కానరాని సి బెళగల్ బస్టాండు

బురద గుంట కాదు.. సి బెళగల్ బస్టాండు

ప్రజాశక్తి సి బెళగల్

ఈ ఫొటోలో కనిపిస్తున్నది బురదగుంట కాదు..బస్టాండ్ లోని రోడ్డు దుస్థితి.! ఏళ్లుగా మండలంలోను చివరికి మండల కేంద్రంలోను రోడ్లు పురోగతికి నోచుకో లేదు. ఫలితంగా రోడ్డు ఆనవాలు కానరావడం లేదు. అటు నాయకులు, ఇటు అధికారులు పట్టించుకోనందున రోడ్లు గుంతల మయంగా మారి ప్రమాదాలకు నెలవయ్యాయి. వర్షాకాలంలో చిన్న పాటి చినుకులకే రోడ్లు బురదమయంగా మారి ఇలా కుంటలను తలపిస్తున్నాయి. వాహనాలు వెళ్ళుటకు, ప్రజలు బజార్లకు, ఇతర అవసరాలు తీర్చుకొనుటకు ఈ రోడ్ల గుండానే వెళ్తూ వస్తూ పడరాని పాట్లు పడుతున్నారు.

అప్పులబాధ తాళలేక ఆత్మహత్య

ప్రజాశక్తి-సి బెళగల్

గోకులపాడు వాసి అంజి (32) సి బెళగల్ లోని అద్దె ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ పీరయ్య గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే....భార్య బుజ్జమ్మ ఫిర్యాది మేరకు తనకున్న ఎకరా పొలంతో పాటు అదనంగా మూడేకరాలు కౌలుకు తీసుకోని పంటలు సాగుచేస్తుండగా రూ.5 లక్షలు మేర అప్పులు మిగిల్చినట్లు తెలిపారు. వాటిని తలచుకొని ఎలా తీర్చాలో కలత చెంది తాడుతో ఉరి వేసుకొని ప్రాణాలు పోగొట్టుకొన్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

హంద్రీనీవా ద్వారా చెరువులెందుకు నింపరు ?

ప్రజాశక్తి-తుగ్గలి

హంద్రీనీవా ద్వారా పత్తికొండ నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీటిని నింపుతామని ఎందుకు నింపలేదని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ ప్రశ్నించారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి ఈనెల 26 నుండి 31 వరకు ఆదోని నుండి కర్నూలు వరకు వందలాది మందితో సిపిఎం మహాపాదయాత్ర జయప్రదం చేయాలని కోరారు. గురువారం తుగ్గలిలో సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ జీపుజాతాను ప్రారంభి ంచారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో పత్తికొండ నియోజ కవర్గంలో ప్రజలు పలు సమస్యలతో సతమత మవుతున్నారన్నారు. పత్తి_కొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేస్తామని స్వయంగా చెప్పిన సిఎం ఇంతవరకు ఎందుకు పట్టించుకోలేదన్నారు. హంద్రీనీవా నుండి చెరువులన్నిటికీ నీటిని అందిస్తామని పాలకులు చెప్పినా ఇంతవరకు చెరు వులకు నీరు అందించింది లేదన్నారు. 2022 సెప్టెంబర్ కల్లా హంద్రీ నీవా నీటిని అంది స్తామని స్థానిక ఎమ్మెల్యే చెప్పారు. 2023 సెప్టెంబర్ వస్తున్నా హంద్రీనీవా నుండి చెరువులకు నీటిని అందించలేక పోయారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

కబ్జా చేసే అవసరం మా వంశానికి లేదు...

- తిక్కా రెడ్డి చౌకబారు రాజకీయాలు మానుకోవాలి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

స్థలాలు కబ్జా చేసే అవసరం రాంపురం రెడ్డి సోదరుల వంశానికి అవసరం లేదని, టిడిపి నాయకులు తిక్కారెడ్డి చౌకబారు రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హితవు పలికారు. గురువారం మండలంలోని ఎరిగేరి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎరిగేరి గ్రామానికి సంబంధించిన ఇంటి స్థలాలను తమ కుటుంబ సభ్యులు కబ్జా చేశారని టిడిపి నాయకులు చెప్పడంలో వాస్తవం లేదన్నారు. కబ్జా చేసినట్లు ఆధారాలతో నిరూపించాలని సవాలు విసిరారు. ప్రభుత్వ భూమిలో తన సోదరుడు వై.సాయి ప్రసాద్ రెడ్డి పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. ఆ తొమ్మిది ఎకరాల పొలంలో అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా స్థలాలు చూపించాలని ఆదేశించారు. ఈ విషయంపై కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. పట్టాలు పంపిణీ చేసి సంవత్సరాలు గడిచినా, గత టిడిపి ప్రభుత్వంలో ఎందుకు ప్రజలకు చూపలేకపోయారని ప్రశ్నించారు. పేదలకు సహాయం చేయడం తప్ప, వారి నుంచి లాక్కోవడం అనేది తన రాజకీయ చరిత్రలోనే లేదన్నారు. తిక్కారెడ్డి లాగా మోసం చేయడం తనకు రాదన్నారు. రైస్ మిల్ వారిని మోసం చేసిన కేసులో కొన్ని నెలలు జైలు జీవితం గడిపిన ఘనత తిక్కారెడ్డికే దక్కిందన్నారు. ఎరిగేరి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి కంపు తిక్కారెడ్డికే దక్కుతుందన్నారు. తన సోదరుడు శ్రీనివాస్ రెడ్డి చేసిన పనులు ప్రజలు బాగా గుర్తు పెట్టుకున్నారన్నారు. గతంలో తన గన్‌మేన్ జరిపిన కాల్పుల్లో బుల్లెట్ గాయంతో రాజకీయం చేసి తన కుటుంబంపై బురద జల్లిన విషయం నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసన్నారు. స్ట్రెచర్‌పై గ్రామగ్రామానికి వెళ్లి ఓట్లు అడిగినా ప్రజలు మాత్రం తిక్కారెడ్డికి నమ్మలేదని తెలిపారు. తిక్కారెడ్డి మాయమాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి ప్రజలకు మంచి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. అంతకుముందే రూ.40 లక్షలతో ఎరిగేరి గ్రామానికి తాగునీటి సౌకర్యం నిర్మించిన పైపులైన్లను ప్రారంభించారు. వైసిపి నాయకులు దాట్ల కృష్ణంరాజు, దేశాయి ప్రహ్లాద చారి, లక్ష్మిరెడ్డి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు ఛైర్మన్, నాగరాజుగౌడ్, ఏకం రెడ్డి, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, ఎరిగేరి సర్పంచి గోవిందు, నీలకంఠ రెడ్డి, గురు గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈనెల 26 నుంచి 31 వరకు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. గురువారం మండలంలోని మదిరే, చిన్నహరివాణం, చిన్నగోనేహాళ్, సంతేకుడ్లూరు, బలదూరు, ఎడవల్లి, పెద్దహరివాణం, హనవాళ్, జి.హోసళ్లి, కడితోట, ఇస్వి, బసాపురం, చాగి, నారాయణపురం, ధణాపురం గ్రామాల్లో జీపుజాతా సాగింది. సిపిఎం మండల కార్యదర్శి కె.లింగన్న, మండల కార్యదర్శి వర్గసభ్యులు బి.వీరారెడ్డి, మండల నాయకులు శేఖర్, శాఖా కార్యదర్శులు రామాంజనేయులు, శ్రీనివాసులు, లక్ష్మన్న, పార్టీ సభ్యులు రహిమాన్, హుస్సేని, ఉరుకుందు, హనుమంతు రెడ్డి పాల్గొన్నారు. **పెద్దకడుబూరు:** బస్టాండ్‌లో సిపిఎం ఆధ్వర్యంలో జీపుజాతా నిర్వహించారు. మండలంలోని కంబాలదిన్నె, జాలవాడి, హెచ్.మురవాణి, దొడ్డిమేకల, రాఘమాన్ దొడ్డి, కంబదహాల్ గ్రామాల్లో జీపుజాతా సాగింది. సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, కార్యదర్శి వర్గసభ్యులు కె.పరమేష్, వ్యకాస నాయకులు చిన్నతుంబలం హనుమంతు, ఉప్పర శ్రీనివాసులు, సిఐటియు నాయకులు ఉప్పర ఈరన్న, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నాగిరెడ్డి, దేవదాసు, చిన్న తుంబలం రాజు మాట్లాడారు. ఈనెల 26 నుంచి 31 వరకు చేపట్టే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు.

ఎమ్మిగనూరు: జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈనె 26 నుంచి 31 వరకు చేపట్టే సిపిఎం మహాపాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు, జిల్లా నాయకులు గోవిందు కోరారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.8 వేల కోట్లు ఇచ్చి పనులు ప్రారంభించాలని కోరారు. రైతు పంటలు నిల్వ కోసం మండలానికి ఒక శీతల గిడ్డంగిని నిర్మించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ రంగంలో భారీ పరిశ్రమలు నిర్మించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కర్నూలు ప్రభుత్వాస్పత్రిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని కోరారు. ఆదోనిలో 300 పడకల ఆస్పత్రిని, ఎమ్మిగనూరులో వంద పడకల ఆస్పత్రిని, ప్రతి మండలంలో 50 పడకల ఆస్పత్రులను నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. కర్నూలు నుంచి విజయవాడకు రెగ్యులర్‌గా రైలు నడపాలని డిమాండ్ చేశారు. పత్తికొండలో టమోటా జ్యూస్ పరిశ్రమలను నిర్మించాలన్నారు. ఆదోని, ఎమ్మిగనూరు మధ్య టెక్స్‌టైల్ పార్కును నిర్మించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఉపాధి పని దినాలను పెంచి వలసలను ఆపాలని తెలిపారు. మంత్రాలయం నుంచి ఎమ్మిగనూరు మీదుగా కర్నూలుకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ నాయకులు రాముడు, లక్ష్మీనరసయ్య, అబ్బులు, కృష్ణ, ఆంథోని, రాజు, కాల్పు, నల్లన్న, డివైఎఫ్ఐ నాయకులు సురేష్ పాల్గొన్నారు.



ఆదోని జీపు జాతాలో మాట్లాడుతున్న వెంకటేశులు



ఎమ్మిగనూరులో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజలకు అండ 'జగనన్న సురక్ష' : వైసిపి

ప్రజాశక్తి - ఆస్పరి

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి 'జగనన్న సురక్ష' అండగా నిలిచిందని వైసిపి మండల మాజీ కన్వీనర్ రామాంజినేయులు తెలిపారు. గురువారం మండలంలోని చిగిలి, ముత్తుకూరు సర్పంచులు జయమ్మ, తోజయప్ప, ఎంపిడిఒ రాణెమ్మ, తహశీల్దార్ కుమారస్వామి ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడారు. 'జగనన్న సురక్ష' పేదలకు వరం లాంటిదని తెలిపారు. ఇప్పటి వరకు చిగిలి గ్రామంలో ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు మొత్తం 215 మందికి, ముత్తుకూరులో 371 మందికి పంపిణీ చేశామన్నారు. ఇఒఆర్‌డి నరసింహా రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి, ఎంపిటిసి రాధాకృష్ణ, విఆర్‌ఒలు గోవిందు, హరినాయక్, పంచాయతీ కార్యదర్శులు వీరేష్, జంప్ల నాయక్, నాయకులు ప్రకాష్, వేణుగోపాల్, చంద్ర పాల్గొన్నారు.



ధ్రువపత్రాలను అందజేస్తున్న నాయకులు

'మొహర్రం'ను సామరస్యంగా జరుపుకోండి : నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని బంటనహాల్ గ్రామంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న మొహర్రం ఉత్సవాలను సామరస్యంగా జరుపుకోవాలని ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఎస్ఐ రమేష్ బాబు, వైసిపి కన్వీనర్ ఏరూరు రంగస్వామి తెలిపారు. గురువారం ఆలూరు సిఐ వెంకటేశులు, ఎస్ఐ రమేష్ బాబు ఆదేశాల మేరకు మార్కెట్ యార్డు ఛైర్మన్ నారాయణ ఆధ్వర్యంలో బంటనహాల్ గ్రామ పెద్దలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. అధికారుల సలహాలు, సూచనల మేరకు నడుచుకుంటామని సంతకాలు పెట్టి మొహర్రం పండగను సామరస్యంగా నిర్వహించుకుంటామని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... గ్రామ పరిస్థితులను పరిశీలించిన తర్వాత ఈ షరతులు పెడుతున్నట్లు తెలిపారు. నారాయణ మాట్లాడుతూ... మంత్రి జయరామ్ సహకారంతో అధికారుల సలహా మేరకు ప్రశాంత వాతావరణంలో మోహర్రం పండగను నిర్వహించుకోవాలని తెలిపారు. అనవసరంగా ఘర్షణలు తలెత్తకుండా, మంత్రి జయరామ్‌కు చెడ్డపేరు రాకుండా చూసుకోవాలని కోరారు. సర్పంచి తనయుడు సురేష్, వైసిపి నాయకులు పరమేష్, రాఘవేంద్ర, రమేష్ పాల్గొన్నారు.



బంటనహాల్ ప్రజలకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ రమేష్ బాబు

పెద్దకడబూరు ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

పెద్దకడబూరు : పెద్దకడబూరు ఎస్ఐగా మహేష్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన శ్రీనివాసులు ఇస్వికి బదిలీపై వెళ్లారు. ఎస్ఐ మహేష్ కుమార్ మాట్లాడుతూ... నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో : నందికొట్కూరు

ఓ.యస్. నెం. 96/2022

పి.హరీష్ కుమార్ తండ్రి పి.రామక్రిష్ణయ్య, ప్రైవేట్ ఎంప్లాయి, హిందూ, వయస్సు 25 సం॥లు, ఇంటి నెం.13-720, హాజీనగర్, నందికొట్కూరు టౌన్ మరియు మండలం, నంద్యాల జిల్లా. ...వాది

-Vs-

పి.అబ్దుల్ కరీం తండ్రి లేట్ పి.దస్తగిరి, ముస్లిం, వయస్సు 52 సం॥, **R/o** కర్నూలు టౌన్, ఎం.పి.హెచ్.ఎస్. (ఎం), హెల్త్ సూపరవైజర్, ప్రైమరీ హెల్త్ సెంట్, ప్రస్తుతం హోళగుంద గ్రామం మరియు మండలం, ఆదోని డివిజన్, కర్నూలు జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సుమన్సు

పై నెంబర్ దావాలో వాది, ప్రతివాది నుండి తనకు రావలసిన ప్రామిసరీ నోటు తేది 21-01-2020 బాపత్తుగాను రావలసిన దావా మొత్తం రూ.92,000/-లు మరియు వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకోవటానికి నీమీద దావా దాఖలు చేసినాడు. నీకు కోర్టు ద్వారా పలుమారు సమన్లు పంపినను ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా కోర్టువారు నీకు సమన్లు జారీచేయడమైనది. పై కేసులో నీకు వాయిదా 25-07-2023 వ తేదిన ఉదయం 10.30 గంటలకు వాయిదా ఉన్నది. నీకు ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో మీరు గానీ, మీ తరపు వకీలు గానీ హాజరై తెలుపుకోవలెను. లేని యడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 25-07-2023

బి.రంగస్వామి,
వాది పరం న్యాయవాది,
నందికొట్కూరు.
సెల్ : 8500979111

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం

- ఏరియా ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యేసాయి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోని

ఆస్పత్రిలో మందులు లేవని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఆస్పత్రిలో పాము కాటుకు, తేలుకాటుకు మందులు లేవని దుష్ప్రచారం చేస్తున్నారని, కొందరు మందులు లేవని, తాము కొనిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. గురువారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలను ఆరా తీశారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పేదల వైద్యం కోసం పట్టణంలో నూతన అర్బన్ సెంటర్లను, పెద్దహరివాణంలో పిహెచ్‌సిలను, చిన్నపిల్లల ఆస్పత్రిలో నూతన భవనాలు, ఏరియా ఆస్పత్రిలో నూతన భవనాలు ఏర్పాటు చేయడం కనిపించడం లేదా అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. వైద్యులు కచ్చితంగా సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలని సూచించారు. అనంతరం సబ్ కలెక్టర్‌తో చర్చించి ఇంకా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం నుంచి సలహాలు తీసుకోవాలని సూచించారు. బాధ్యతను విస్మరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఆస్పత్రి పర్యవేక్షకులు రవికుమార్, వైద్యులు, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వైసిపి నాయకులు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

తప్పుల తడకగా ఓటరు జాబితా...

- ధ్వజమెత్తిన అఖిలపక్ష నాయకులు

- ఎన్నికల సమావేశానికి తహశీల్దార్ గైర్హాజరు

ప్రజాశక్తి - ఆదోని

పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు ఆయుధం లాంటిదని, అలాంటి ఓటరు జాబితాను తప్పులు తడకగా మార్చడం ఏమిటని అఖిలపక్ష నాయకులు ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాలులో రిటర్నింగ్ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎలక్షన్ బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఎంపిడిఒ గీతావాణి హాజరయ్యారు. ఆదోని నియోజకవర్గంలో 2.54 లక్షల ఓట్లు ఉన్నాయని జాబితా అధికారులు తయారు చేశారని, ఇది ఎలా సాధ్యమని పలువురు పేర్కొన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ... ఒకే ఇంటి నెంబర్‌తో సుమారు 606 ఓట్లు ఉన్నాయని వెల్లడైన విషయం పత్రికల్లో బహిర్గతమైందన్నారు. ఇంత అశ్రద్ధగా జాబితా ఎలా తయారు చేస్తారని, ఇది ఎవరి ప్రయోజనాల కోసమని అంటూ నిలదీశారు. కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ... జాబితాలో భార్యభర్తల పేర్లు ఎక్కడెక్కడో ఉంటున్నాయని, దీనివల్ల చాలామంది ఓటుహక్కును వినియోగించుకోలేని దుస్థితి ఉందని తెలిపారు. టిడిపి కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి మాట్లాడుతూ... ఓటర్ల జాబితా తయారీలో వాలంటీర్ల భాగస్వామ్యం ఉన్నట్లు తెలిస్తే మాత్రం తాము ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. సిపిఐ నాయకులు అజయ్ బాబు మాట్లాడుతూ... నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారులు మెప్పు కోసం తప్పులు చేయడం ఏమిటని నిలదీశారు. జనసేన నాయకులు తాహెర్ వలీ మాట్లాడుతూ... ఎవరి మెప్పు కోసమో అధికారులు ఏకపక్షంగా వ్యవహరించ రాదన్నారు. ప్రాధాన్యత గల సమావేశానికి తహశీల్దార్ గైర్హాజరు కావడం ఏమిటని ప్రశ్నించారు. రిటర్నింగ్ అధికారి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ... వచ్చేనెల 21 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ తిరిగి తనిఖీ చేసి తప్పులు లేని జాబితాను తయారు చేస్తారని, సహకరించాలని కోరారు. తప్పులు దొరినట్లు రుజువైతే బూత్ లెవెల్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇటీవలే బూత్ లెవెల్ అధికారులుగా బాధ్యతలు ఇచ్చారని, తప్పులకు తమను బాధ్యులను చేస్తే ఎలా అంటూ పలువురు సచివాలయ ఉద్యోగులు అభ్యంతర వ్యక్తం చేశారు. తమ శాఖకు సంబంధించిన పనులతోనే ఇప్పటికే సతమతమవుతున్నామని, అదనంగా బిఎల్ఒ బాధ్యతలు ఇచ్చి తమను బాధ్యులను చేయడం తగదని కోరారు.

తహశీల్దార్ గైర్హాజరు : ఎన్నికల ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా చూస్తామని కలెక్టర్ సృజన ఇటీవల వెల్లడించారు. ఈ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి అమర్‌నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశానికి ఆదోని తహశీల్దార్ వెంకటలక్ష్మి గైర్హాజరయ్యారు. రాజకీయ పార్టీల నాయకులు, విఆర్‌ఒలు హాజరైన సమావేశానికి తహశీల్దార్ గైర్హాజరు కావడం ఏమిటని నాయకులు మండిపడ్డారు. విధుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని మండిపడ్డారు. తహశీల్దార్ నిర్లక్ష్యం పట్ల ఆమెపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు రిటర్నింగ్ అధికారి అమర్‌నాథ్ రెడ్డిని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్

మహారాజశ్రీ కర్నూలు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఐ.పి.నెం.35/2018

కె.సుబ్రహ్మణ్యం. ...అర్జీదారు

-ఎదురి-

సముద్రాల నటరాజ్. ...రెస్పాండెంట్లు

18,32,35,40,57,60 రెస్పాండెంట్లకు నోటీసు

18.ఎస్. కృష్ణ కేర్/ఆఫ్ సూర్య ట్రేడర్స్, పాత బస్టాండ్, కర్నూలు.
32.భీమిశెట్టి బ్రహ్మయ్య తండ్రి బి. లక్ష్మయ్య, వ్యాపారము, భారత్ పెట్రోల్ బంక్, ప్రకాష్ నగర్, కర్నూలు.
35. గురవయ్య, వ్యాపారము, జై మారుతి పెట్రోల్ పంపు, కర్నూలు.
40. నరసింహారెడ్డి ప్రైవేట్ ఉద్యోగం ప్లాట్ నెంబర్ 105 ఎస్. ఎస్. వి. ఆర్. ప్యారిడైస్, వి.ఆర్.కాలనీ, కర్నూలు.
57. పి. వెంకటేశ్వరరావు వెస్తేదు, ఫాస్ట్ ఫుడ్, బస్సు స్టేషన్, కొత్త ఆర్. టీ. సి. బస్సు స్టాండ్, కర్నూలు.
60. కె.విజయకుమార్, ప్రైవేట్ ఉద్యోగం, రీలయన్స్ ఇండియా లిమిటెడ్, ప్లాట్. నెం.6ఎ, వీకర్ సెక్షన్ కాలనీ దగ్గర, ఉల్చాల రోడ్, కర్నూలు.

పైనంబర్ ఐ.పి లో అర్జీదారుడు కె. సుబ్రహ్మణ్యం తండ్రి కె. పుల్లయ్య శెట్టి, ఇంటి. నెం.43-201-ఎ-జి2, నిత్యశ్రీ అపార్ట్మెంట్, ఎన్. ఆర్. పేట, కర్నూలు. అనునతడు తనను దివాళాదారుగా తీర్మానిచ మని దివాళా అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో ఆర్.18,32,35,40,57,60, రెస్పాండెంట్స్ అయిన మీకు ఎవరికైన ఆక్షేపణ ఉన్న 25-07-2023 వ తేది పగలు 10.30గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యడల పరోక్షమున విచారించి తీర్మానిచబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 25-7-2023

ఆర్.మురళీకృష్ణ,
అర్జీదారు పరం న్యాయవాది,
కర్నూలు.


విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

- సంఘం జిల్లా అధ్యక్షులు అంజి


- నిరసన దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - కోసిగి

విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్షులు అంజి డిమాండ్ చేశారు. గురువారం విఆర్ఎల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో కోసిగిలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను కెవిపిఎస్ డివిజన్ మాజీ అధ్యక్షులు విజయ్ కుమార్ పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు అంజి, సిఐటియు మండల కార్యదర్శి రాముడు మాట్లాడారు. విఆర్ఎలకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విఆర్ఎలు రూ.10,500 గౌరవ వేతనంతో పని చేస్తున్నారని, జీతం సరిపోక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఎలను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విఆర్ఎల సంఘం జిల్లా నాయకులు ప్రహ్లాద్, సిఐటియు మండల ఉపాధ్యక్షులు వీరేష్, విఆర్ఎల సంఘం డివిజన్ అధ్యక్షులు రాజు, మండల నాయకులు శాంతి రాజు, తిక్కయ్య, గురుస్వామి, నాగరాజు, లక్ష్మన్న, ఈరమ్మ, మహాదేవి, చిన్న ఈరమ్మ, నాగేష్, పురుషోత్తం, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు పాల్గొన్నారు. **హాలహర్వి** బస్‌స్టేషన్ ఆవరణలో విఆర్ఎలు నిరాహార దీక్ష చేపట్టారు. ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నిరహార దీక్షలను ప్రారంభించారు. రోడ్డు పక్కన బైఠాయించి ఆందోళన చేపట్టారు. విఆర్ఎల సంఘం మండల కార్యదర్శి తిమప్ప మాట్లాడారు. **గోనెగండ్ల** మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్షను ప్రారంభించారు. గోనెగండ్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటు చేసి మొదటి రోజు దీక్షలో కూర్చున్నారు. విఆర్ఎలు రంగన్న, రామాంజనేయులు, హనుమంతు, పెద్ద బజారి, మోహన్, లక్ష్మీ, దస్తగిరి, టి.రంగన్న పాల్గొన్నారు. **ఆలూరు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు నిరసన దీక్ష చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణ స్వామి మద్దతు తెలిపి మాట్లాడారు. విఆర్ఎల సంఘం డివిజన్ కార్యదర్శి అశోక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కోటప్ప, చెన్నప్ప, తిమ్మన్న, కుమార్, నాగరాజు, వీరేష్ పాల్గొన్నారు. **హోళగుందలో** విఆర్ఎలు దీక్షలు చేపట్టారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి లింగంపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల నాయకులు నాగరాజు విఆర్ఎలకు సంఘీభావం తెలిపారు. మంత్రి గుమ్మనూరు జయరామ్ విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య, ఆదోని డివిజన్ అధ్యక్షులు సిద్ధి లింగప్ప, డివిజన్ ఉపాధ్యక్షులు మౌలాలి పాల్గొన్నారు.



కోసిగిలో దీక్షలను ప్రారంభిస్తున్న విజయ్‌కుమార్



హోళగుందలో మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఓటు సవరణ, నమోదు కోసం దరఖాస్తు చేసుకోండి

- ఈఆర్ఒ మల్లికార్జున

ప్రజాశక్తి-ఆలూరు

18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు నమోదు, సవరణ చేసుకోవాలని ఈఆర్ఒ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. గురువారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటు నమోదు, సవరణ కోసం ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఒ)తో పాటు సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల తరఫున బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఎ)ను నియమించుకోవాలని సూచించారు. ఎలాంటి గొడవలకూ తావివ్వకుండా సామరస్యంగా ఓటరు నమోదు, సవరణను చేపట్టాలని తెలిపారు. వారి వివరాలతో సంబంధిత దరఖాస్తును ఏఈఆర్ఓ తహశీల్దార్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తహశీల్దార్ రామాంజనేయులు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ బసన్నగౌడ్, ఎఎస్ఒ ఈశ్వర్ పాల్గొన్నారు.



రాజకీయ నాయకులకు వివరిస్తున్న ఈఆర్ఒ

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: YEMMIGANUR
I.A.No.37/2022 in O.S. No.23/2022

B. Padmavathamma ... Petitioner

Vs

Patan Rajiya Begam alias Shaik Rajiya Begam & Others ... Respondents

NOTICE TO THE RESPONDENTS

To
1. Patan Rajiya Begam alias Shaik Rajiya Begum W/o Shaik Sikindar Khan, H.No.1/3017-1, S.M.T Colony, Yemmiganur town Kurnool Dist.
2. V. Venugopal S/o V. Satyanarayana, H.No.18, 5th Main Road, 2nd Cross, Papanna Block, Bangalore city, Karnataka State.

Whereas the above named petitioner filed the above petition under Order 39 Rule 1 & 2 of CPC for grant of Ad Interim injunction restraining you from alienating the petition schedule property till the disposal of the suit. Hence you are hereby required to appear before this court On 11.08.2023 at 10.30 AM in person or through an advocate and answer the said petition, otherwise the matter will be decided exparte.

By Court Order

Sri.D. MALLIKARJUNA,
B.Com B.L., ADVOCATE,
D.No.1/1930, Gandhi Nagar,
Yemmiganur 518 350

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: YEMMIGANUR
I.A.No.36/2022 in O.S. No.23/2022

B. Padmavathamma ... Petitioner

Vs

Patan Rajiya Begam alias Shaik Rajiya Begam
2. V. Venugopal ... Respondents

NOTICE TO THE RESPONDENTS

To
1. Patan Rajiya Begam alias Shaik Rajiya Begum W/o Shaik Sikindar Khan, H.No.1/3017-1, S.M.T Colony, Yemmiganur town Kurnool Dist.
2. V. Venugopal S/o V. Satyanarayana, H.No.18, 5th Main Road, 2nd Cross, Papanna Block, Bangalore city, Karnataka State.

Whereas the above named petitioner filed the above petition under Order 39 Rule 1 & 2 of CPC for grant of Ad Interim injunction restraining you from interfering with the possession of the petition schedule property till the disposal of the suit. Hence you are hereby required to appear before this court On 11.08.2023 at 10.30 AM in person or through an advocate and answer the said petition, otherwise the matter will be decided exparte.

By Court Order

Sri.D. MALLIKARJUNA,
B.Com B.L., ADVOCATE,
D.No.1/1930, Gandhi Nagar,
Yemmiganur 518 350

IN THE COURT OF 2nd ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI
O. S.1/2007

Between;
Kyadada Muralidhar Achar. ...Plaintiffs

Versus

Smt K Mandakini Bai and others. ...Defendants

To
D-89) K.Kamala wife of late K.Padmanabhachar, staff quarters, Mantralayam.
D-90) K.Nidhichar son of late K.Padmanabhachar, staff quarters, Mantralayam.
D-91) K. Shreya D/o late K.Padmanabhachar, staff quarters, Mantralayam.

The above named plaintiff has filed the above suit for partition and separate possession of his share against you and the same is posted to 26-07-2023 for your appearance. You are hereby directed to appear in person or through pleader on the foresaid date at 10-30A.M., failing which you will be set exparte.

G.V.Desai
Advocate for plaintiff.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: YEMMIGANUR
O.S. No.23/2022

B. Padmavathamma ... Plaintiff

Vs

Patan Rajiya Begam alias Shaik Rajiya Begam and others ... Defendants

SUIT SUMMONS TO THE DEFENDANTS

To
1. Patan Rajiya Begam alias Shaik Rajiya Begum W/o Shaik Sikindar Khan, H.No.1/3017-1, S.M.T Colony, Yemmiganur town Kurnool Dist.
2. V. Venugopal S/o V. Satyanarayana, H.No.18, 5th Main Road, 2nd Cross, Papanna Block, Bangalore city, Karnataka State.

Whereas the plaintiff has instituted a suit against you for declaration and consequential permanent injunction restraining you from interfering with the possession of the plaint schedule property. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions, On 11.08.2023 at 10.30 AM in the fore noon to answer the claim and as day fixed for your appearance is appointed for the final disposal of the suit, you must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which intend to rely in support of your defence. Take notice that, in default of your appearance on that day before mentioned, the suit will be hear and determined in your absence.

By Court Order

Sri.D. MALLIKARJUNA,
B.Com B.L., ADVOCATE,
D.No.1/1930, Gandhi Nagar,
Yemmiganur 518 350

CHANGE IN SURNAME

By this deed 1, the undersigned TERNEKAL ADI VEERA PRAKASH (New Name) S/o TERNEKAL ADI NARASIMHAIAH Previously called TERNAKAL ADI VEERA PRAKASH (Old Name) Resident of H.No.43-201-211 Flat No.201, Sri Nithyasri Apartment, Opp NR Peta Post Office, Kurnool Town-518004, Kurnool District, Andhra Pradesh

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: ADONI.
O.S.NO.236/2011.

Between:
K.Venkamma and another. ...Plaintiffs.

-Vs-

Seshappa and others. ...Defendants.

D-25.
K.Sreedhar S/o. K.Bhaskar Hindu, aged about 35 years, Private Employee Resident of D.No.13/289, L.B Street, Adoni, Kurnool District.

Whereas the above named the Plaintiffs filed the above suit against the Defendants for partition and separate possession of the suit schedule property. You are hereby directed to appear before this Honourable court on 24-07-2023 either in person or your Advocate and file objections if any, failing which the matter will be decided in your absence and you will be set ex-parte.

SHRI. Y.R. MALLIKARJUNA
ADVOCATE FOR PLAINTIFF
ADONI-518301.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI
IA. 224/2023 IN IA. 194/2019 IN OS. 2/2010

Between
1) Sabera Begum
2) Zareena Begum. ...Petitioners
B.Ghouse Bee Died by Lft's
B.Basheer Ahmed and 21 others. ...Respondants

Notice to Respondants No. 2 to 5 and 19 to 23-

Respondant No 2 - B.Basheer Ahmed S/o Late Hussain Sab, aged 55 years, ryot
Respondant No. 3 - B.Nazeer Ahmed S/o Late Hussain Sab, aged 50 years, Merchant,
Respondant No.4 - B.Khaleel Ahmed S/o Late Hussain Sab, aged 45 years, Merchant,
Respondant No 5 B.Rafeeq Ahmed S/o Late Hussain Sab, aged 34 years, Merchant, All are Muslims, resident of H. No. 21/136, S.K.D. Colony, Adoni.
Respondant No. 19 -M Shaikshavali S/o Late M.Abdul Gafoor alias Munna, aged 48 years,
Respondant No 20 - M.Shafia D/o Late M.Abdul Gaffoor alias Munna, aged 41 years,
Respondant No. 21-M.Shobeb S/o Late M.Abdul Gaffoor alias Munna, aged 39 years,
Respondant No 22 - M.Ghousia D/o Late M.Abdul Gaffoor alias Munna, Muslim, aged 37 years,
Respondant No. 23 - M.Shafiqa D/o Late M.Abdul Gaffoor alias Munna, aged 35 years, All are Muslims, resident of H No, 25-49, Havannapet, Near Methar Masjid, Adoni

Whereas the above named Petitioners filed the petition for adding the Legal Representatives of the Respondant No. 14 and the same is posted for your appearance on 23-08-2023

You are hereby directed to appear in person or through your Advocate on 23-08-2023 at 10:30 am. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence.

G. CRANGANNA,
G. RAJESH
Advocates for Petitioners.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI
IA 225/2023 IN IA. 192/2019 IN OS 2/2011

Between
1). Sabera Begum
2) Zareena Begum. ...Petitioners

Vs

B. Ghouse Bee Died by LR's
B. Basheer Ahmed and 20 others. ...Respondants

Notice to Respondants No 2 to 5 and 14 to 16 and 18 to 22-

Respondant No.2 - B. Basheer Ahmed S/o Late Hussain Sab, aged 55 years, ryot,
Respondant No.3 - B.Nazeer Ahmed S/o Late Hussain Sab, aged 50 years, Merchant,
Respondant No 4 - B.Khaleel Ahmed S/o Late Hussain Sab, aged 45 years, Merchant,
Respondant No.5 - B.Rafeeq Ahmed S/o Late Hussain Sab, aged 34 years, Merchant, All are Muslims, resident of H.No. 21/136, SKD Colony, Adoni,
Respondant No 14 - S.Sameem Banu w/o Akthar Hussain, aged 52 years, Sinecure.
RespondantNo.15 - Rahamat Begum w/o Abdul Sauf, aged 48 years, Sinecure,
Respondant No.16 - Haseena Begum w/o Muzaffar All aged about 46 years, All are Musims, resident of H.No.21/136, SK.D. Colony, Adoni.)
Respondant No 18 M.Shalkshiwali S/o Late M Abdul Gaffoor alias Munna aged 46 years,
Respondant No. 19 - M.Shafia D/o Late M.Abdul Gaffoor alias Munna, aged 41 years,
Respondant No. 20 - M.Shoheb S/o Late M.Abdul Gaffoor alias Munna, aged 39 years,
Respondant No 21- M.Ghousia D/o Late M.Abdul Gaffoor alias Munna Muslim, aged 37 years
Respondant No. 22 - M.Shafiqa D/o Late M.Abdul Gaffoor alas Munna, aged 35 years,
All are Muslims, resident of H.No. 25-49 Havannapet, Near Methar Masjid, Adoni

Whereas the above named Petitioners filed the petition for adding the Legal Representatives of the Respondant No. 10 and the same is posted for your appearance on 23-08-2023

You are hereby directed to appear in person or through your Advocate on 23-08-2023 at 10.30 am. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence

G.C.RANGANNA,
GRAJESH,
Advocates for Petitioners


కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

పెద్దహరివాణం గ్రామంలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో గురువారం తెల్లవారుజామున డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో, రస్తాలలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసులు పని చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారొద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నలుగురు సిఐలు, నలుగురు ఎస్ఐలు, 30 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. సిఐలు పార్థసారథి, నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు విజయలక్ష్మి, పీరయ్య, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువే ఒక ఆస్తి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కౌతాళం

విద్యార్థులు బాగా చదువుకుంటే అదే ఒక ఆస్తి అని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌కు రూ.2.11 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు గదుల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేశారని తెలిపారు. నాడు-నేడు ద్వారా పాఠశాల రూపురేఖలు మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గతంలో విద్యార్థులు చదువుకోడానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో చదువులకు దూరమయ్యే వారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. దాట్ల కృష్ణంరాజు, లక్ష్మిరెడ్డి, దేశాయ్ ప్రహ్లాద చారి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ నాగరాజు గౌడ్, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, సర్పంచి పాల్ దినకరన్, వడ్డే రాముడు, అవతారం పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు లబ్ధిదారులకు ఇవ్వాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న

ప్రజాశక్తి - ఆదోని


సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన్న, నాయకులు నాగరాజు, వీరేష్, నాగేంద్ర, గౌస్, మోహన్ డిమాండ్ చేశారు. రూ.2100 డిడిలు కట్టిన లబ్ధిదారులకు ఇంటి పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. ఈనెల 26 నుంచి 31న సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్, బీసీ కాలనీ, మండగిరి వార్డుల్లో పాదయాత్ర చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఎస్ఐ శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఇస్వీ పోలీసు స్టేషన్ ఎస్ఐగా కె.శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్ఐ విజయలక్ష్మి త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కె.శ్రీనివాసులు సాధారణ బదిలీలో భాగంగా పెద్దకడబూరు నుంచి ఇక్కడికొచ్చారు. ఆయన మాట్లాడుతూ... ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో సి.బెళగల్, ఎమ్మిగనూరు టౌన్, పెద్దకడబూరు పోలీసు స్టేషన్లలో పని చేసినట్లు తెలిపారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై 9121101143 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ : పత్తికొండ డీఎస్పీ

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని బిల్లేకల్ గ్రామంలో నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌ను డీఎస్పీ ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిల్లేకల్ సమస్యాత్మక గ్రామం కావడంతో మొహర్రం పండగ సందర్భంగా ప్రజల రక్షణ, భద్రత, సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించేందుకు కార్డెన్ సెర్చ్ నిర్వహించామన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా లేదా అనే విషయం కూడా తెలుస్తుందన్నారు. నేరరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో కార్డెన్‌సెర్చ్ చేశామన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పాత వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు పత్రాలను చెక్ చేసుకోవాలన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్డెన్ సర్చ్‌లో భాగంగా సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాగే గ్రామ సమీపంలో ఉన్న కొండలో 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఆలూరు, పత్తికొండ టౌన్ సిఐలు వెంకటేశులు, రామకృష్ణారెడ్డి, తాలూకా సిఐ మురళీ మోహన్, ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్, నలుగురు ఎస్ఐలు, 20 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి


శ్రీనును పరామర్శిస్తున్న ప్రదీప్‌రెడ్డి

కార్యకర్తకు ప్రదీప్ రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి కార్యకర్త శ్రీనివాసులును ఆ పార్టీ యువ నేత ప్రదీప్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ బొజ్జప్ప తమ్ముడు శ్రీనివాసులు బుధవారం అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు పట్టణంలోని గౌడప్ప గౌడ్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం ప్రదీప్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి శ్రీనివాసులును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని, అండగా రాంపురం రెడ్డి సోదరులు ఉన్నారని భరోసా కల్పించారు. వైసిపి నాయకులు బూదూరు లక్ష్మీ నారాయణ రెడ్డి, కాంతా రెడ్డి ఉన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - హాలహర్వి

హాలహర్వి గ్రామంలోని ఇండియన్ బ్యాంకు వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గురువారం హలహర్వి గ్రామంలోని ఇండియన్ బ్యాంకు వద్ద తనిఖీలు చేపట్టారు. గోనెగండ్ల మండలం బి.అగ్రహారం గ్రామానికి చెందిన బి.సురేంద్ర, ఎమ్మిగనూరు మండలం సిరాలదొడ్డి గ్రామానికి చెందిన డి.దర్గయ్యలు ఎపి 27 టిడబ్ల్యు 7574 నెంబరు గల బొలేరో మ్యాక్సి ట్రక్ ప్లస్ వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తుండగా పట్టుకన్నారు. 71 బాక్సుల కర్ణాటక మద్యం (ఒరిజినల్ ఛాయిస్ విస్కీ 90 ఎంఎల్) టెట్రా ప్యాకెట్లు, 10 బాక్సల ఓల్డ్ తవ్రన్ కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసి, నిందితులను ఆలూరు సిఐ, హాలహర్వి ఎస్ఐ ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎఎస్ఐ ఇంద్రుడు, పిసిలు గోవర్ధన్, అయ్యస్వామి, మహేష్, అశోక్ తెలిపారు.


మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

ట్యాంకర్లతో నీటి సరఫరా


ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టుకుంటున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని మదిరే గ్రామానికి గతవారం నుంచి ట్యాంకర్ల ద్వారా సర్పంచి నారాయణ తాగునీరు సరఫరా చేస్తున్నారు. మండలంలోని హనవాళ్ గ్రామం వద్ద ఉన్న ఎస్ఎస్ ట్యాంకు పూర్తిగా ఎండిపోవడంతో ఎస్ఎస్ ట్యాంకు కింద ఏడు గ్రామాలకు తాగడానికి నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వీధులకు పూర్తి స్థాయిలో నీరు సరఫరా చేయలేకపోతున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని సర్పంచి గురువారం తెలిపారు. మరో 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. అప్పటి వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. మదిరే గ్రామానికి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దతుంబలం ఎస్ఐ పీరయ్య గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కాగితాలు కలిగి ఉండాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు పెండింగ్ ఉన్న ఈ-చలానాలను వెంటనే చెల్లించాలని సూచించారు.

ఆర్‌డిఎస్ కుడి కాలువ పనులు ప్రారంభించాలి : సిపిఐ

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని అగసనూరు గ్రామ సమీపంలో ఉన్న ఆర్‌డిఎస్ కుడి కాలువ పనులను పునఃప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సహాయ కార్యదర్శి మునెప్ప డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వంలో ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గురువారం సిపిఐ మండల కార్యదర్శి గోపాల్, తాలూకా అధ్యక్షులు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో హెడ్ రెగ్యులేటర్‌ను జిల్లా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో రిజర్వాయర్ల నిర్మాణాలను పూర్తిగా మరిచారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిలిచిపోయిన ఆర్‌డిఎస్ కుడికాలువ పనులు చేపట్టాలని కోరారు. లేకపోతే ప్రజాసంఘాలను, ప్రజలను, రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. సిపిఐ నాయకులు రంగన్న, వీరేష్, నాయక్, ఓంకార్ స్వామి, ఈరన్న, ఆంజనేయులు, కృష్ణ, చంద్ర, రామాంజనేయులు, నరసింహులు, నాగరాజు, వగరూరు బాష, ఎఐవైఎఫ్ నాయకులు రాజు, విజయేంద్ర పాల్గొన్నారు.


ఆర్‌డిఎస్ కుడికాలువ హెడ్ రెగ్యులేటర్‌ను పరిశీలిస్తున్న నాయకులు

ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగస్వామ్యం కావాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమా

ప్రజాశక్తి - మంత్రాలయం

ఓటరు జాబితా ప్రక్షాళనలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమా కోరారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ నెల 21 నుంచి ఆగస్టు 20 వరకు నియోజకవర్గంలోని ఓటరు జాబితాను పరిశీలించి బిఎల్ఒలతో కలిసి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి మృతి చెందిన వారిని తొలగించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన యువతను జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తప్పొప్పులను సరిదిద్దే దిశగా అడుగులు వేయాలన్నారు. రెండు పేర్లు ఉన్న వాటిలో ఒకటి తొలగించాలని, ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. మంత్రాలయం తహశీల్దార్ చంద్రశేఖర్, కోసిగి తహశీల్దార్ రుద్రగౌడ్, పెద్దకడబూరు తహశీల్దార్ వీరేంద్ర గౌడ్, వైసిపి నాయకులు, సర్పంచి భీమయ్య, టిడిపి నాయకులు విజయరామిరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రమా


బాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాన్వి దేవేంద్రప్ప

బాబును కలిసిన మాన్వి దేవేంద్రప్ప

ప్రజాశక్తి - ఆదోని

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును ఆదోని మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు మాన్వి దేవేంద్రప్ప హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదోని నియోజకవర్గ ప్రజలు కొత్త నాయకుని కోరుకుంటున్నారని, పరిశీలించి టికెట్ కేటాయిస్తే గెలిచి చూపిస్తామని, తనపై నమ్మకం ఉంచి టికెట్ కేటాయించాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గ టికెట్ ఆశించే వారిలో తమ వివరాలు ఉన్నాయని, పరిశీలిస్తామని బాబు తెలిపారని వివరించారు. ఆరు లక్షల జనాభా కలిగిన కురువ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలుపు తథ్యమని బాబుకు వివరించినట్లు తెలిపారు.

నోట్లో మూత్రం పోసిన మృగాలను శిక్షించాలి

- అంబేద్కర్ విగ్రహం ఎదుట కెవిపిఎస్, ఎంఆర్‌పిఎస్, దళిత సంఘాల ఆందోళన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో గిరిజన యువకుడు మోటు నవీన్‌పై దాడి చేసి, నోట్లో మూత్రం పోసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్, ఎంఆర్‌పిఎస్, దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం పట్టణంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, కెవిపిఎస్ నాయకులు సుమాల ఆంథోని మాట్లాడారు. జగన్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారాయనడానికి ప్రకాశం ఘటనే నిదర్శనమన్నారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హాలహర్వి దావీదు మద్దతు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు దుబ్బన్న, భాస్కర్, సంసోను, ఇసాక్, డేవిడ్, దేవపుత్ర, కెవిపిఎస్ నాయకులు కలుగొట్ల మాల రాజా రమేష్, మాల రంగన్న, వెంకటాపురం గుంటెప్ప పాల్గొన్నారు.

పెబ్బేరు వద్ద రోడ్డు ప్రమాదం

- కాచాపురం, హెచ్.కైరవాడి వాసులు మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

తెలంగాణా రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... మంత్రాలయం మండలం కాచాపురం గ్రామానికి చెందిన గొల్ల రామకృష్ణ (30), గోనెగండ్ల మండలం హెచ్.కైరవాడి గ్రామానికి చెందిన చిన్నలక్ష్మయ్య (32)కు చెందిన డిసిఎం వాహనంలో కూరగాయలు విక్రయించేందుకు హైదరాబాద్‌కు బయల్దేరారు. ఎమ్మిగనూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా పెబ్బేరు దగ్గర డిసిఎం వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో గొల్ల రామకృష్ణ, చిన్న లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందారు. ఎమ్మిగనూరు మండలం నక్కలమిట్ట గ్రామానికి చెందిన బజారి, డ్రైవర్ ఏసన్నలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.


ఆర్ఐఒకు వినతిపత్రం ఇస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

కార్పొరేట్ ప్రైవేటు దోపిడిని అరికట్టాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని టిఎన్ఎస్ఎఫ్ కర్నూల్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ఐఒ గురువయ్య శెట్టిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టడానికి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. జిల్లా పరిధిలో గుర్తింపు లేని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ ,జనసేన విద్యార్థి విభాగం నాయకులు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటింటి పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా శుక్రవారం నుండి ఇంటింటి పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ నమోదు చేసుకునేందుకు దరఖాస్తులు కూడా స్వీకరిస్తామన్నారు. ఓటరు జాబితాలో మరణించిన వారి ఓటర్లను కూడా తొలగిస్తామన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లతోపాటు బూతులు ఏజెంట్లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలపై దాడులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్‌సి, ఎస్‌టి,బిసి మైనార్టీలపై దాడులు అధికమయ్యాయని జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎన్ సి బజారన్న విమర్శించారు. అధికార పార్టీ నాయకుల అనుచరులు చేస్తున్న అరాచకాలకు ముగింపు పలకకపోతే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలు వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసిందని 29వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి అన్నారు. శరీన్‌నగర్ లో 73వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరమన్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ప్రజలకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష పథకం నోడల్ ఆఫీసర్ డిఇ గోపాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ క్రిష్టఫర్, సచివాలయాల అడ్మిన్ సంతోష్ రెడ్డి, సిబ్బంది, నాయకులు తిరుమలేష్‌గౌడ్, కె.సోమేశ్, భూపాల్ రెడ్డి, హుస్సేన్ ఆలం, పిడి బాషా, రత్నం, చంద్రశేఖర్, తిరుపాల్, వార్డు సచివాలయ కన్వీనర్ మక్కుబీ తదితరులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న సుదర్శన్‌రెడ్డి

జగనన్నకు క్షీరాభిషేకం

~్నాలు కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగం, కర్నూలు-1 డిపోలో గురువారం, కర్నూలు ప్రాంతీయ అధికారి టేకి వెంకటరామం అధ్యక్షతన "జగనన్నకు క్షీరాభిషేకం కార్యక్రమం" నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి, వయోపరిమితి 62 సంవత్సరాలు పెంచి, పిఎఫ్ హైయర్ ఆప్షన్ ద్వారా అధిక పెన్షన్ రావటానికి కృషి చేస్తున్న సందర్భంగా కృతజ్ఞత పూర్వకముగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం కర్నూలు-1 ,కర్నూలు-2 డిపోలలో జూన్-2023 నెలలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయిన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ , ఆఫీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు రజియా సుల్తానా , డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరు రమణ , కర్నూలు-1 డిపో మేనేజరు సుధారాణి , కర్నూలు-2 డిపో మేనేజరు సర్దార్ హుస్సేన్, రెండు డిపోల సూపర్వైజర్, ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది, అన్ని అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



అక్రమ మద్యం కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

తెలంగాణ సంబంధించిన మద్యం బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తూ విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేశామని కర్నూలు మూడో పట్టణ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. . గురువారం బుధవార పేటకు చెందిన బోయ మహేష్ 8 డెక్కన్ బ్లూ విస్కీ మద్యం బాటిళ్లను ను బుధవారపేట సమీపంలోని హంద్రీ నది వద్ద విక్రయిస్తుండగా ఎస్ఐ రామకృష్ణ దాడి చేసి నిందితున్ని పట్టుకొని ఎనిమిది మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారన్నారు.

నేటి నుండి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో నాలుగు, ఆరు సెమిస్టర్ డిగ్రీ పరీక్షలు శుక్రవారం నుండి నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆనందరావు ఉత్తర్వులు జారీ చేశారు. వర్సిటీ పరిధిలోని 64 పరీక్ష కేంద్రాల్లో నాలుగో సెమిస్టర్ పరీక్షలను రెగ్యులర్ కింద 6396 మంది విద్యార్థులు సప్లమెంటరీ కింద 4808 మంది విద్యార్థులు రాయనున్నారు. ఆరో సెమిస్టర్ పరీక్షలకు రెగ్యులర్ కింద12021, సప్లమెంటరీ కింద 9990 మంది విద్యార్థులు రాయనున్నారు.

సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి మద్దికేర


మద్దికేర మండల కేంద్రంలో కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.పదివేల కోట్లు కేటాయించాలని కోరుతూ ఆదోని నుండి కర్నూలు వరకు ఈనెల 26 నుండి 31 వరకు చేపట్టిన మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు వీరశేఖర్ కోరారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక ప్రతి రైతు పొలాలకు హంద్రీనీవా ద్వారా నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా రైతులకుఎక్కడ నీరు అందలేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక నిత్యవసర వస్తువుల ధరలు కరెంటు చార్జీలు చాలాసార్లు పెంచి పేదవారి గొంతు నొక్కుతున్నారని విమర్శించారు. పాలకులు యువతకు పరిశ్రమలు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని మాయ మాటలు చెప్పి ఇంతవరకు రాష్ట్రంలో ఎక్కడ పరిశ్రమలు తీసుకురాకుండా యువతను మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో మద్యం దశలవారీగా తగ్గించుకుంటూ వస్తూ పూర్తిగా మద్యం ఎత్తివేస్తామని చెప్పి ప్రభుత్వం వచ్చాక ఇష్టానుసారంగా ధరలు పెంచుతూ ఎక్కడ మద్యం తగ్గించారని ప్రశ్నించారు. వచ్చిన ఆదాయంతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని అన్నారు. 26న మహా పాదయాత్రకు యువత నిరుద్యోగులు రైతులు పాల్గొని మన హక్కులను మనం పోరాడి సాధించుకోవాలని అన్నారు. సిపిఎం శాఖ కార్యదర్శి రవికుమార్,మండల సిఐటియు కార్యదర్శి రాముడు, సురేంద్ర రైతులు ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్

బాలల అక్రమ రవాణా నియంత్రించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బాలల అక్రమ రవాణాను నియంత్రించాలని బాలల పరిరక్షణ విభాగం సామాజిక కార్యకర్త నరసింహులు పేర్కొన్నారు. గురువారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో స్థానిక కెవిఆర్ గార్డెన్ లోని మున్సిపల్ ఉర్దూ స్కూల్ లో చైల్డ్ రైట్స్ (బాలల హక్కులు, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ మరియు పొక్సో యాక్ట్ 2012) అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ -1098 కోఆర్డినేటర్ సుంకన్న పలు అంశాలపై అవగాహన కల్పించారు. 0-18 సం,, లోపు బాలబాలికలకు ఎలాంటి ఆపదలో ఉన్నా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ -1098 కి సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, తప్పి పోయిన పిల్లలు, బాల కార్మికులను, మొదలగు సమస్యలో ఉన్నా, చూసినా కూడా చైల్డ్ హెల్ప్ లైన్ -1098కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ మేరీ కస్తూరీ బాయ్, ఐసిపిఎస్ సిబ్బంది కీర్తి, శ్వేత, చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సిబ్బంది ఉసేన్, ఉమా మహేశ్వరి, స్థానిక మహిళా పోలీస్ ఆస్మా, ఈరమ్మ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




ఫిష్ ఆంధ్ర యూనిట్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం
- జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట రిలే దీక్షలు


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం

ప్రజాశక్తి - ఆత్మకూరు

విఆర్‌ఎలకు పేస్కేలు అమలు చేయాలని, నామినీలుగా పని చేస్తున్న వారందరినీ విఆర్‌ఏలుగా నియమించాలని, డిఏతో కూడిన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కార్యదర్శి భూపాల్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని విఆర్‌ఎల సంఘం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ప్రత్యక్ష నేతగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. నాలుగు సంవత్సరాలుగా అనేకసార్లు విన్న వించినా ఫలితం శూన్యమన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక విఆర్‌ఏలకు ఒక రూపాయి పెంచకపోగా ఉన్న డిఎల్లోను కోత విధించిందన్నారు. విఆర్‌ఏల నామినిలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారిని విఆర్వోలుగా, అటెండర్లుగా, వాచ్ మెన్‌లుగా ప్రమోషన్లు కల్పించాలని కోరారు. డిఎతో కూడిన వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇస్మాయిల్, వీఆర్‌ఏలు ముర్తుజా, శ్రీనివాసులు, వలి, లింగస్వామి, రవి, మనోహర్, అత్తర్, నాగమయ్య, భాగ్యమ్మ, మధు, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** అర్హత గల విఆర్‌ఏలను అటెండర్ వాచ్మెన్ పోస్టులకు ప్రమోట్ చేయాలని వీఆర్‌ఏ సంఘం జిల్లా అధ్యక్షులు నందిపల్లి నాగేష్, సిఐటియు జిల్లా నాయకులు వై ఎల్లయ్య డిమాండ్ చేశారు. తాసిల్దార్ కార్యాలయాల ముందు విఆర్‌ఏల సంఘం మండల నాయకులు పుల్లయ్య శ్రీనివాసులు ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. వీఆర్‌ఏలు మనోహర్, చిన్నన్న, పుల్లయ్య, నాగలక్ష్మి, శివలక్ష్మి ,మద్దమ్మ, రాముడు ,మద్దిలేటి స్వామి, బాలయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** ఎమ్మార్వో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, ఇలియాజ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెన్నయ్య, లక్ష్మన్న, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. సిఐటియు ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ. చిన్న రెహమాన్, అధ్యక్షులు పోదొడ్డి శ్రీనివాసులు, డిప్యూటీ కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసులు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఓబులేసు, రామనాయుడు, కంబగిరి స్వామి, లింగమయ్య, సుంకన్న, కంబగిరి రాముడు, కిట్టు, నబి రసూల్, ప్రతాప్ పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఎలు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.భాస్కర్ రెడ్డి మాట్లాడారు. విఆర్‌ఎల గౌరవాధ్యక్షులు పుల్లయ్య, అధ్యక్షులు మహేశ్వర, ఉపాధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి శివన్న, సహాయ కార్యదర్శి సవరయ్య, కోశాధికారి రంగస్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు. **బనగానపల్లె :** విఆర్‌ఎలకు పే స్కేల్ అమలు చేయాలని సిఐటియు డివిజన్ అధ్యక్షులు జెవి.సుబ్బయ్య, గ్రామ సేవకుల సంఘం మండల అధ్యక్షుడు బాలుడు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలని గ్రామ సేవకుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నాయకులు నాయుడు, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, వెంకటలక్ష్మమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'ఫిష్ ఆంధ్ర'ను వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నిరుద్యోగ యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఫిష్ ఆంధ్ర యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియం రోడ్‌లో ఫిష్ ఆంధ్ర రూ. 10 లక్షల విలువ చేసే యూనిట్‌ను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఫిష్ ఆంధ్ర యూనిట్ల స్థాపనకు నిరుద్యోగ యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. జిల్లాలో మొదటిసారిగా ఎపిజిబి బ్యాంక్ సహకారంతో డి.రజియాబి రూ. 10 లక్షల ఫిష్ ఆంధ్ర యూనిట్‌ను స్థాపించారన్నారు. జిల్లాకు మంజూరైన రూ. 10 లక్షల విలువైన 25 యూనిట్లు, రూ. 20 లక్షల విలువైన 7 యూనిట్లు, రూ. 50 లక్షల విలువైన 2 యూనిట్లను 40, 60 శాతం సబ్సిడీతో లబ్ధి దారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక జీవనశైలికి అనుగుణంగా, ఆరోగ్యపరంగా చేపలు, రొయ్యల ఉత్పత్తులను రెడీ టు ఈట్ పద్ధతిలో పిజ్జా, బర్గర్, రోల్స్, ప్రాన్ టిక్కా, ఫ్రెంచ్ ఫ్రైస్, క్రాబ్ స్టిక్స్ ఉత్పత్తులు ప్రజలకు ఫిష్ ఆంధ్ర ద్వారా లభ్యమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ భరత్ కుమార్ రెడ్డి, బెస్త డైరెక్టర్ చంద్రశేఖర్, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ రాఘవరెడ్డి, ఏడి సంధ్యారాణి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌ఒగా వెంకట రాముడు బాధ్యతలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



జిల్లా పౌర సరఫరాల అధికారిగా ఎన్.వెంకట రాముడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి డిఎస్‌ఒ జగన్ మోహన్ రావు అనంతపురం జిల్లాకు వెళ్లారు. ఎన్.వెంకట రాముడు 2015-16లో ఉమ్మడి కర్నూలు జిల్లా డిఎస్‌ఒ కార్యాలయంలో ఏఎస్‌ఓగా విధులు నిర్వర్తించారు. ఆ తరువాత కృష్ణా, చిత్తూరు, నెల్లూరు జిల్లాలో ఏఎస్‌ఓగా పని చేస్తూ 2021లో డిఎస్‌ఒగా ప్రమోషన్‌పై హెడ్ ఆఫీస్‌లో మేనేజర్‌గా వెళ్లారు. అక్కడి నుండి నంద్యాల జిల్లా రెగ్యులర్ డిఎస్‌ఒగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజా పంపిణీ సక్రమంగా జరిగేలా చూస్తామన్నారు.

హైవే బాధిత రైతులకు

న్యాయమైన పరిహారమివ్వాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఆత్మకూర్

కల్వకుర్తి - నంద్యాల 167 కే ప్రధాన జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న బాధిత రైతులకు న్యాయపరమైన పరిహారం చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్‌కు అనుగుణంగా పరిహారం చెల్లించాలని కోరుతూ ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామ సమీపంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మా బాష, వీరన్నలతో కలిసి ఆయన మాట్లాడారు. రైతుల అనుమతి లేకుండా పంట పొలాల్లో తొక్కుకుంటూ సర్వే చేసి రైతాంగానికి నష్టం చేశారని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం గ్రామసభలు జరిపి రైతుల అనుమతితో ధరలు నిర్ణయించి రైతులకు రావాల్సిన డబ్బులు చెల్లించి అప్పుడు భూములు స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. గ్రామ సభలు జరిపి రైతుల భూములకు భూముల్లో ఉన్న బావులకు బోర్లకు ప్రైవేట్ మార్కెట్ రేటు పైన మూడు రేట్లు అదనంగా చెల్లించి భూములు స్వాధీనం చేసుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో రైతుల భూముల్లో హైవే రోడ్డు వేయకుండా అడ్డుకుంటామని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆఫీస్ సూపరిండెంట్ సిరాజ్‌కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం నాయకులు టి వెంకటేశ్వర రావు, ఏ. రణధీర్, ఎపి వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్, హైవేలో భూములు కోల్పోతున్న రైతులు, తదితరులు రైతులు పాల్గొన్నారు.


ఆత్మకూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న రైతులు, నాయకులు

బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోండి

- రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరిన కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ద్వారా పారదర్శక ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21వ తేదీ నుండి నెల రోజులపాటు బిఎల్‌ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, స్త్రీ పురుష నిష్పత్తి, బోగస్ ఓట్లు, ఒకే ఇంట్లో 10 ఓటర్లకు మించిన కుటుంబాలు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్‌ఓను యూనిట్‌గా తీసుకుని పారదర్శకంగా పరిశీలించి ఓటర్ల జాబితాలో నమోదు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి బూత్ స్థాయి ఏజెంట్లు కూడా పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరారు. సుమోటోగా ఓటర్లను తొలగించడం, చేర్చడం ఉండదని, ప్రతి అంశాన్ని బిఎల్వోలు పరిశీలించి నమోదు చేస్తారన్నారు. ఓట్ల జాబితా సవరణపై ప్రతివారం రాజకీయ పార్టీలతో అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలని ఈఆర్వో, ఏఈఆర్వోలను ఆదేశించారు. 18 నుండి 19 సంవత్సరాల లోపు యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లోని మొత్తం ఓటర్లలో 2 శాతం తొలగింపులు, 4 శాతానికి మించి చేర్పులు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఒ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రియాజ్ భాష, వైసిపి అనిల్ అమృతరాజ్, సాయిరాం రెడ్డి, టిడిపి నరేంద్ర కుమార్, సిపిఎం టి.రమేష్ కుమార్, సిపిఐ ఎన్.రంగనాయుడు, బిజెపి తరపున ఎం.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు రీఫండ్ క్లైమ్‌లు సరి చూసుకోండి

- ఆదాయ పన్ను జాయింట్ కమిషనర్ అనీష్ ఖాన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తప్పుడు రీఫండ్ క్లైమ్‌లు సరి చూసుకోవాలని ఆదాయపు పన్ను జాయింట్ కమీషనర్ అనీస్ ఖాన్ ఆడిటర్లకు తెలిపారు. నంద్యాల జిల్లా సంబంధించి గురువారం నంద్యాల ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంలో ఆయన ఆడిటర్లు, టాక్స్ బార్ అసోసియేషన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయపు పన్ను వివరాలు తప్పుగా సమర్పించినా, అర్హత లేని మినహాయింపులు క్లెయిమ్ చేసి రీఫండ్ పొందితే పన్ను చెల్లింపు దారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాంటి పరిణామాల్లో 12 శాతం వడ్డీతో పాటు 200 శాతం వరకు అపరాధ రుసుం వసూలు చేయడంతో పాటు రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందన్నారు. గత సంవత్సరంలో నంద్యాల పరిధిలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ రంగ సంస్థలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తప్పుడు క్లైమ్‌లతో 75-90 శాతం వరకు రీఫండ్ పొందిన ఉదంతాలు బహిర్గతమయ్యాయని అన్నారు. సమావేశంలో ఆదాయపు పన్ను డిప్యూటీ కమిషనర్ రాజారెడ్డి, ఆదాయపు పన్ను అధికారి నందవరం శ్రీధర్ రావు, ఇన్‌స్పెక్టర్ నవకాంత్, టాక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సివి రెడ్డి , ఛార్టర్డ్ అకౌంటెంట్లు మాఘం పుల్లయ్య, పాలూరు గోపికృష్ణ, మాఘం సురేష్, వంకదార భరత్ కుమార్, ఆడిటర్లు జయ గోపాల్, వంకర గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఆడిటర్లతో ఆదాయ పన్ను జాయింట్ కమిషనర్ అనీష్ ఖాన్



ఈ స్టాంప్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు ఈ స్టాంప్ సర్వీసును ప్రారంభించామని సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ సత్తార్ తెలిపారు. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం కామన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ స్టాంప్ పేపర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామన్ సర్వీసు కేంద్రాల ద్వారా సబ్ రిజిస్టర్ ఆఫీసు నందు 10, 20 ,50, 100 అంతకుమించి ఈ స్టాంపులు కావలసినవారు ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన సియస్సి ఈ స్టాంప్ కౌంటర్ నందు తీసుకోవచ్చుని తెలిపారు. కార్యక్రమంలో సియస్‌సి నిర్వాహకుడు కానాల మాబు షరీఫ్, సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది నాయక్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి : మాజీ మంత్రి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రానున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేసి టిడిపి విజయానికి కృషి చేయాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని టిఎస్ ఫంక్షన్ హాల్లో మాజీ మంత్రి ఆధ్వర్యంలో పట్టణానికి సంబంధించిన క్లస్టర్, యూనిట్, భూత్ ఇంచార్జ్‌లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఓటర్ వెరిఫికేషన్, ఆర్టిఎస్ వాట్సాప్ గ్రూప్ల విశిష్టతను, టిడిపి యాప్ ప్రత్యేకతల గురించి ట్రైనర్స్ వివరించారు. అలాగే దొర్నిపాడులో క్లస్టర్, యూనిట్ టిడిపి బూత్ కమిటీ సభ్యులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బూత్ లెవెల్ కమిటీ నాయకులు, కౌన్సిలర్ హుస్సేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

బనగానపల్లెలో మొహర్రం వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి - బనగానపల్లె


హిందూముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే మొహర్రం బుధవారం రాత్రి నెలవంక కనిపించడంతో బనగానపల్లెలో వేడుకలు ప్రారంభమయ్యాయి. 10 రోజుల పాటు జరిగే ఈ వేడుకలు 10వ రోజు షహదత్‌తో ముగుస్తాయి. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులకు మొహ్రరం నెలతో తొలి మాసం ప్రారంభమవుతుంది. 1400 సంవత్సరాల క్రితం ఇదే నెలలో ప్రస్తుత ఇరాక్‌లోని కర్బలాలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ధర్మ సంస్థాపన కోసం మహమ్మద్ ప్రవక్త మనుమలైన హజ్రత్ ఇమాం హుస్సేన్ కుటుంబీకులు యజీద్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 10 రోజులపాటు వీరోచిత పోరాటం చేసి అశువులు బాసిన నెల. వారి త్యాగనిరతికి సంతాప సూచకంగా, వారిని గుర్తుకు చేసుకుంటూ పదిరోజుల పాటు సంతాప దినాలు పాటిస్తారు. నవాబుల కాలం నుండి బనగానపల్లెలో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. నెల వంక కనిపించిన రోజు నుండి 7వ రోజు చిన్న సరిగెత్తు, 8వ రోజు మధ్య సరిగెత్తు, 9వ రోజు పెద్ద సరిగెత్తు, 10వ రోజు యేటికి వెళ్లడంతో మొహరం వేడుకలు ముగుస్తాయి.


పీర్ల చావిడిలో కొలువుదీరిన పీర్లు

కొనసాగుతున్న ఉచిత శస్త్ర చికిత్స వైద్య శిబిరం

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక మధుమణి నర్సింగ్ హెూమ్ లో గత సోమారం ప్రారంభించిన 32వ ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల శిబిరం విజయవంతంగా కొనసాగుతుంది. మంగళవారం నుంచి రోజుకు 15 ఆపరేషన్ల చొప్పున చేస్తున్నారు. గురువారం సాయంత్రానికి 50 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ వారం రోజులలో మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ మధుసూధన్ రావు, డాక్టర్ మణిదీప్, డాక్టర్ రోహిత్‌లతో పాటు దేశంలో వివిధ నగరాలకు చెందిన నిపుణులు వైద్యులు దీపక్ హల్దీపూర్, సతీష్ జైన్, శంకర్ మెడికేరి, వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్ మూర్తి, ఆర్షద్ హుస్సేన్, విద్యాసాగర్, శ్రీపతి నాయుడు, తేజస్విని తదితరులు మొత్తం 100 శస్త్ర చికిత్సలు ఉచితంగా ఈ శిబిరంలో చేస్తారు. ఈ శస్త్ర చికిత్సలకు అవసరమైన అనస్థీషియాను ప్రముఖ మత్తుమందు వైద్యులు జి.రవికృష్ణ, డి.మాధవి అందజేస్తున్నారు. ప్రతిరోజు ఓపిడీలో 250 మంది రోగుల్ని పరీక్షించి అవసరమైన మందుల్ని ఉచితంగా వారం రోజులపాటు ఇస్తున్నారు. శస్త్ర చికిత్సలు, ఓపిడి పరీక్షలు, మందులన్నీ కలిసి 50 లక్షల రూపాయల విలువ చేసే సేవలు ఈ శిబిరంలో నిరుపేదలకు అందజేస్తున్నామని మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్ తెలియజేశారు.


ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్న వైద్య బృందం

ప్రతి నెలా 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నెలలో ప్రతి నెలా 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డేలో భాగంగా నేడు శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తులతో నేడు ఉదయం 10:30 గంటల నుండి తన ఛాంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

నేడు ఆర్‌టిసిలో గ్రీవెన్స్ డే : ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ప్రతి నెలా మూడవ శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఆర్‌టిసి డిపో మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఆర్టీసీలో జరుగు గ్రీవెన్స్‌ని ప్రతి ఆర్టీసీ ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగులు తమ సమస్యలపై అర్జీలను డిపో మేనేజర్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి : చైర్మన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో రీ సర్వే పనులను పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ సి. రవి చంద్రారెడ్డిలు వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీలను ఆదేశించారు. గురువారం మునిసిపల్ ఆఫీస్‌లో వారు టౌన్ ప్లానింగ్ సిబ్బందికి రీ సర్వేకు సంబంధించి ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

క్రీడాకారుడికి ఎంపీ ఆర్థికసాయం

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : పవర్ లిఫ్టింగ్ ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపికైన నంద్యాలకి చెందిన నిరుపేద క్రీడాకారుడు మణిశ్యామ్‌కు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి గురువారం ఆర్థికసాయం అందజేశారు. మణిశ్యామ్ ఇటీవల ఢిల్లీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఆగష్టు నెల దుబాయ్‌లో జరగబోయే ఇంటర్నేషనల్ పోటీలకు వెళ్తున్న మణిశ్యామ్‌కు ప్రయాణ ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలను ఎంపీ అందజేశారు.

ప్రిజం సిమెంట్ ఫ్యాక్టరీ భూములు తిరిగి రైతులకు ఇవ్వాలి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలం కలవటాల వద్ద ప్రిజం సిమెంట్ యాజమాన్యం రైతుల వద్ద సేకరించిన భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ డి.శివ బాలకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని కలవటాల, కోటపాడు, నందిపాడు గ్రామ రైతుల నుండి ప్రిజం జాన్సన్ సంస్థ ద్వారా 2008లో 400 మంది రైతుల నుండి 1420 ఎకరాల భూమిని సేకరించారన్నారు. ప్రిజం సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించకుండా భూములను మళ్లీ రాంకో సిమెంటు కంపెనీ వారికి దారాదత్తం చేసేందుకు అమ్మితే చూస్తూ ఊరుకోమన్నారు. ఫ్యాక్టరీకి సేకరించిన భూములలో సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి రైతులకే పంపిణీ చేస్తామని హెచ్చరించారు. సిపిఐ మండల కన్వీనర్ సూర్యనారాయణ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవుకులో క్షుద్ర పూజలు కలకలం

ప్రజాశక్తి - అవుకు : అవుకు రిజర్వాయర్ పాలేరు బండ సమీపాన క్షుద్ర పూజలు జరిగినట్లు ఆనవాళ్లు ఉండడంతో స్థానికుల్లో కలకలం రేపుతోంది. రిజర్వాయర్ కట్టపై ప్రతిరోజు ఎంతో మంది వ్యాయామం చేసేందుకు వెళుతుంటారు. అక్కడికి వెళ్లిన వారిలో కొందరు చెట్ల కింద జరిగిన క్షుద్ర పూజలను గమనించి స్థానికులకు సమాచారం అందించారు. గతంలో కూడా ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో క్షుద్ర పూజలు గుప్తనిధుల కోసం జరిగాయి. మళ్లీ కొంతకాలం తర్వాత ఈ క్షుద్ర పూజలు జరగడం స్థానికుల్లో ఆందోళన మొదలయింది. ఈ విషయంపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి పునరావృతం కాకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బైక్‌ను ఢీ కొట్టిన ఫిష్ ఆంధ్ర వాహనం

- ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరం సమీపంలో ఉన్న పెద్దరాజా చెరువులోని నూతన గుడి నిర్మాణంలో ఉన్న గంగమ్మ గుడి వద్ద ఫిష్ ఆంధ్ర వాహనం మోటార్ బైకును గురువారం ఢీ కొట్టిన సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాలు.. పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన సత్యబాబు పెండ్లిపనుల నిమిత్తం రుద్రవరం వచ్చి తిరిగి వెళుతుండగా రుద్రవరం గ్రామానికి చెందిన ఫిష్ ఆంధ్ర వాహనంలో సిమెంట్ బస్తాలను వేసుకొని పెద్దరాజు చెరువులో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ గుడి ప్రాంతంలో బస్తాలను దించి వస్తుండగా ఢీకొట్టాడు. బైక్‌పై ఉన్న సత్యబాబు, అతని కుమార్తె, కుమారుడికి గాయాలయ్యాయి.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి - బనగానపల్లె : బదిలీలు, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో చేరి రెండు నెలలుగా కావస్తున్నా ఇంతవరకు జీతాలు చెల్లించకపోవడం విచారకరమని, వెంటనే జీతాలు చెల్లించాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవ స్వామి, జిల్లా సహాధ్యక్షులు ఎం.మధుసూదన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.లింగమయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్స్ వి.సుబ్బ రాయుడు, పి.సుబ్బరాయుడు, జె.రామకృష్ణ, బనగానపల్లె మండల అధ్యక్షులు జె.వెంకట కృష్ణుడు, నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా జలాల్ బషీర్ అహ్మద్

ప్రజాశక్తి - బనగానపల్లె : గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా బనగానపల్లె గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహ్మద్ ఎన్నికయ్యారు. గురువారం బషీర్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినందుకు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల ప్రధాన సమస్య 010 పద్దు కింద ప్రభుత్వం నుండి జీతాలు వచ్చేలా పోరాటం చేస్తామని తెలిపారు. అలాగే పలువురు గ్రంథాలయ అధికారులు, సిబ్బంది బషీర్ అహ్మద్‌కు అభినందనలు తెలిపారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా : తహశీల్దార్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేసేందుకు ఎన్నికల సంఘం అన్ని చర్యలు తీసుకుంటుందని తహశీల్దార్ హరినాథ్ రావు అన్నారు. గురువారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాబితాలో తప్పులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. రాజకీయ పార్టీల వారు ఒక్క ప్రతినిధిని నియమించుకొని బూత్ లెవెల్ అధికారులతో కలిసి పని చేయవచ్చన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మజరా గ్రామాల్లో ప్రత్యేక పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా రూపొందించాలని తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్ బిఎల్‌ఓలను ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన ఓటర్ నమోదు కార్యక్రమంపై బిఎల్‌వోలకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

6 నంద్యాల
శుక్రవారం 21 జూలై 2023
ప్రజాశక్తి
www.prajasakti.com
నంద్యాల


అధికారులతో మాట్లాడుతున్న ఆర్డిఒ

ఓటరు వెరిఫికేషన్ పూర్తి చేయాలి : ఆర్డిఒ

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఓటరు జాబితా డోర్ టు డోర్ వెరిఫికేషన్ ప్రక్రియ ఆగస్టు 22వ పూర్తి చేయాలని ఆర్డిఒ దాసు అధికారులను ఆదేశించారు. గురువారం నందికొట్కూరు తాసిల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్ టు డోర్ వెరిఫికేషన్ లో చనిపోయిన వారు ఓటర్ జాబితాలో ఉంటే తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. షిఫ్ట్ అయిన వారు ఉంటే ఫారం -7 సేకరించాలన్నారు. ఆయా ఇంట్లో వచ్చే అక్టోబర్ వరకు 1 నాటికి 18 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఇప్పటికీ 18 సంవత్సరాల నుండి ఓటు హక్కు పొందని వారు ఉంటే ఫారం -6 సేకరించాలన్నారు. మొబైల్ నెంబర్ తప్పనిసరిగా సేకరించాలన్నారు. మార్పులకు ఫారం-8 సేకరించాలని వారు తెలిపారు. ఈ దిశగా బూత్ లెవెల్ అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, తాసిల్దార్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు నాయబ్, రమేష్, లాలూ ప్రసాద్, విజ్జి, సిపిఎం నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, పకీర్ సాహెబ్, సిపిఐ రఘురాం మూర్తి, రమేష్ బాబు, టిడిపి షకిల్ అహ్మద్, భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్, రసూల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే నిర్వహించాలి : తహశీసిల్దార్

పాములపాడు : మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు ఈనెల 21 నుండి ఆగస్టు 21 వరకు ఓటర్ నమోదు, సవరణలపై సర్వే నిర్వహించాలని తాసిల్దార్ రత్న రాధిక కోరారు. గురువారం బిఎల్ఓలకు సమావేశం నిర్వహించి సర్వేపై పలు సూచనలు చేశారు. తప్పిదాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

రేషన్ వాహనాల్లో పుస్తకాలు రవాణా

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మండల కేంద్రాల నుంచి పాఠశాలలకు పుస్తకాలను సరఫరా చేసేందుకు రేషన్ పంపిణీ వాహనాలను వినియోగించుకోవాలని ఎంఈఓ ఫై జూనిసా బేగం తెలిపారు. ఎంఈఓ ఫైజునిషా సమక్షంలో నంది కొట్కూర్ పట్టణంలోని స్థానిక సంత గేట్ స్కూల్ ఆవరణలో మండలం లోని ప్రభుత్వ పాఠశాలలకు ఎండీయూ వాహనాల ద్వారా పాఠ్య పుస్తకాలను పంపించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ రేషన్ పంపిణీ పూర్తవడంతో ఆ వాహనాల ద్వారా 16వ తేదీ నుంచి 21వరకు పాఠశాలలకు పుస్తకాలను పంపించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎండియు తాలూకా అధ్యక్షులు షేక్ కలిముల్లా, రంగస్వామి, ఇబ్రహీం, మోహన్ బాబు, అబ్దుల్లా,వేణుగోపాల్, పాల్గొన్నారు.

రైతులు సరైన పత్రాలతో హాజరవ్వాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలో కల్వకుర్తి నుంచి నంద్యాల జాతీయ రహదారి 167 కె నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు తమ దగ్గర ఉన్న సరైన పత్రాలతో హాజరు కావాలని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ రైతులు తమ దగ్గర ఉన్న పత్రాలతో మండల కేంద్రంలో జరిగే సమావేశానికి హాజరు కావాలన్నారు. మండలంలో ఉన్న సిద్దేశ్వరం ఎర్రమఠం ముసలిమడుగు గుమ్మడాపురం శివపురం గోకవరం దుద్యాల గ్రామాల్లో 291.30 ఎకరాలు సేకరించామన్నారు. ఇందులో 55.54 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. రహదారి నిర్మాణం లో భూములు కోల్పోతున్న రైతులందరూ 13 సంవత్సరాల ఈసీ అడంగల్ ఆర్ ఓ ఆర్ 1బి బ్యాంకు పుస్తకము ఆధార్ కార్డు పట్టాదా రు పాసు పుస్తకము పలు రకాల సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

జగత్ విఖ్యాత్ రెడ్డి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి – చాగలమర్రి

చాగలమర్రిలో నియోజకవర్గ టిడిపి యువ నాయకులు భూమా విఖ్యాత్ రెడ్డి పలు కుటుంబాలను పరామర్శిస్తూ గురువారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తొమ్మండ్రు గురుకుమార్ కుటుంబాన్ని, ఆనారోగ్యంతో ఉన్న తొమ్మండ్రు రామరాజు, కొద్ది రోజుల కింద గుజరాత్లో చదువుతూ ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన కామిశెట్టి మధు కుమారుడు సాయి దీరజ్, అనారోగ్యంతో మరణించిన అజిమొద్దిన్, మోటార్ సైకిల్పై వెళ్తూ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన దూదేకుల టైలర్ చిన్న, ముత్యాలపాడు ఫరీద, గత కొన్ని రోజులు క్రితం ఎస్సీ కాలనీలో వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన బోడేల్లా నరసమ్మ. సుబ్బరాయుడు, చాగలమరి మండల విశాలాంధ్ర విలేకరి శివకుమార్ గుండెపోటు రావడంతో కర్నూలు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతు న్నారు. వారి ఇంటికి వెళ్లి వారి అమ్మగారిని పమర్శించి ధైర్యం చెప్పి, హాస్పిటల్ డాక్టర్స్తో తేను మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. చాగలమర్రిలోని తెలుగుదేశం పార్టీ, భూమా కార్యకర్తలకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాష, నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోకెన్ పర్సన్ సల్లా నాగరాజు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహుడు, క్లస్టర్ ఇంచార్జి అజీమ్, మైనార్టీ నాయకులు ఎన్ఎండి రఫీదిన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థర్కు మంత్రి రోజా క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు

నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా నందికొట్కూరులో పర్యాటక శాఖ మంత్రి రోజా స్టేడియంను ప్రారంభించి వెళ్లడం దళిత ఎమ్మెల్యేను అవమానించడమేనని దళిత సంఘాల నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ భవనంలో, ఆత్మకూరు దళిత సంఘాలు, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ ,జై భీమ్ జై భారత్, ఆర్ వై ఎస్ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆర్థర్పై జరిగిన సంఘటన సరైనది కాదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంతవరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. వెంటనే మంత్రి రోజా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దామ రేకుల రాజు, తాలూకా అధ్యక్షులు మురహరి మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బి. దరగయ్య, జై భీమ్ జై భారత్ నాయకులు పీ.కేశాలు, ఆర్వైఎస్ నాయకులు శీలం శేషు, పాముల పాడు నాయకుల అబ్రహం, అడ్వకేట్ గొడుగు రవికుమార్., మాల మహానాడు నాయకులు ఎలీషా, రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగశేషులు, మండల అధ్యక్షులు బుజ్జన్న, పాములపాడు, కొత్తపల్లె, ఆత్మకూరు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

నోట్లో మూత్రం పోసిన దుండగులను శిక్షించాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఒంగోలులో గిరిజన యువకుడి నోట్లో మూత్రం పోసిన దుండగులను కఠినంగా శిక్షించా లని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఆయన మాట్లాడుతూ ఒంగోలులో నవీన్ అనే గిరిజన యువకుడిని అతి దారుణంగా కొట్టి నోట్లో మూత్రం పోయడం దారుణం అన్నారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. హనుమంతు నాయక్, రవీంద్ర నాయక్, కాశీనాయక్, ప్రశాంత్ నాయక్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి పి పకీరు సాహెబ్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తదిత సమస్య పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు విజయ్, నాగేశ్వరరావు అధ్యక్షతన మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు మహిళా కార్మికుల సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే


దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియూ నాయకులు

అమలు చేయాలని, లేని పక్షంలో ఈనెల 27న పనులు బందు చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని, ఆగస్టు 7న బందు చేసి కలెక్టర్ కార్యాలయం ముట్టడి, అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 15 తర్వాత నిరవధిక సమ్మెకు వెళ్తామని వారు హెచ్చరించారు. నిరాహార దీక్షలో రవణమ్మ ,రత్నమ్మ, చిట్టెమ్మ, పద్మమ్మ కుర్చున్నారు. కార్యక్రమంలో చెన్నయ్య, అబ్రహం, సూర్యుడు, సామేలు, రంగస్వామి ,మేరెమ్మ, లలితమ్మ,కృష్ణమ్మ, కార్మికులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్ మాట్లాడుతూ కోవిడ్ వారియర్స్ గా ప్రాణాలకు తెగించి సేవ చేసిన మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న పీఎఫ్, వెంటనే చెల్లించి, హెల్త్ కార్డు ఇవ్వాలి అన్నారు. వీరికి 010 పద్ధతి ద్వారా జీతాలు చెల్లించు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్, సంక్షేమ పథకాలు, సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు రాజేంద్ర, శివమని, స్వాములు, జయన్న, దానమ్మ య్య, వినోద్, సువరణమ్మ, సామక్క, రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి - నందికొట్కూర్

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని అసెంబ్లీ ఇన్చార్జ్ జయ సూర్య అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని 25వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇన్చార్జ్ జయ సూర్య ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ లాయర్ జాకీర్ హుస్సేన్, ఐ టీడీపీ ముర్తుజావలి, మండల కన్వీనర్ పలిచాని మహేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సత్తార్మియా,తెలుగు యువత అధ్యక్షులు మద్దిలేటి, నాయకులు, పాల్గొన్నారు.

ప్యాపిలి : టిడిపి సీనియర్ నాయకులు పెద్దనాగిరెడ్డి బీసీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. వైసిపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి వివరణ ఇస్తున్నామన్నారు. పట్టణంలో టిడిపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ మహిళలకు అందించే సంక్షేమ పథకాలు, యువతకు విద్య, వైద్య, రహదారులు, తాగునీరు, సాగునీరు వంటివి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, వెంకటేశ్వర రెడ్డి, రామ్మోహన్ యాదవ్, సుంకయ్య,సుదర్శన్,విష్ణు,అంకిరెడ్డి,ఖాజాపీర్, నాగేంద్ర,బాలిరెడ్డి,మల్లి, పాల్గొన్నారు.


నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

- ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ విద్యార్థులు రాస్తారోకో
- సిఎం క్షమాపణ చెప్పాలి - పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల

అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని, ఇంటర్మీడియట్ బోర్డు వద్ద ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టులను ఖండిస్తూ గురువారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు నిరసనలు, రాస్తారోకోలు చేపట్టారు. నంద్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీగా పొగాకు కంపెనీ సర్కిల్ వరకు వెళ్లి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్కా కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, బత్తిని ప్రతాప్లు మాట్లాడారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వమంటే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించలేమని, కొనుక్కోవాలంటూ ఇంటర్ విద్యాశాఖ ఆదేశించడాన్ని ఖండిస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడం లేదని, విద్యార్థులు ఏ రకంగా చదువుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యచరణతో ఆందోళనలకు పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రమణ, బత్తినేని ప్రతాప్, నాయకులు మహేష్, సిద్ధార్థ్, బన్నీ, మధు, గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్:** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేదరి ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. విజయవాడ తాడేపల్లి ఇంటర్మీడియట్ బోర్డ్ వద్ద ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందించాలని చేపట్టిన ధర్నాలో ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ


ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గురువారం నాడు నందికొట్కూర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి కాలేజీ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నందికొట్కూరు మండల అధ్యక్షుడు హరివర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొననే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందించలేమంటూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలు కొనుక్కోవాలంటే ఇంటర్ విద్యాశాఖ ఆదేశించడాన్ని ఖండిస్తున్నామని వారు అన్నారు. విద్యకు ప్రాధాన్యతను ఇస్తోందని గొప్పలు చెప్పు కుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, ఇంటర్ విద్యార్థులకు ఉచిత పార్టీ పుస్తకాలు అందజేయాలని, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శేషాద్రి నాయుడు, అభి తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** ఎస్ఎఫ్ఐ నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తూ మండలంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ గడివేముల మండల కార్యదర్శి బేరి రమేష్, దావీదు సుధీర్ తిరుపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగుపై అవగాహన

ప్రజాశక్తి - ఆత్మకూరు

మండలంలోని కరివేన, నల్ల కాలువ గ్రామాలలో మొక్కజొన్న పంట పొలాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శన చేశారు. గురువారం జిల్లా ఏరువాక కేంద్రం, నంద్యాల ప్రిన్సిపల్ సైంటిస్ట్ (సస్యరక్షణ) డాక్టర్ ఏ. రామకృష్ణారావు, ఎ.డి.ఎ బి. ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బి. విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్బికెల ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట సస్యరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. కత్తెర పురుగు నివారణ గురించి డాక్టర్ ఏ రామకృష్ణారావు రైతులకు సూచించారు.

విధుల్లో చేసిన సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-డోన్

ఉద్యోగ విధుల్లో చేసిన సేవలు మరువలేనివి అని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి అన్నారు. గురువారం డోన్ పట్టణం లోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బదిలీ అయిన ఉపాధ్యా యులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డి మాట్లా డుతూ పాఠశాల యందు గత 6 సంవత్సరాల నుండి పనిచేసిన వెంకటేశ్వర గౌడ్, చంద్రశేఖర్ గౌడ్,రాఘవేంద్ర,శ్రీనివాసులు,శ్రీకళ ఉపాధ్యాయు ల సేవలు మరువలేనివి అన్నారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులందరికీ పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేసి, శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, వెంకటరమణ, లక్ష్మయ్య, బాబు,లక్ష్మీ కాంత రెడ్డి,సుబ్బారెడ్డి, రవిశేఖర్,వెంకట లక్ష్మి,రాధ, అనంత శ్రీనివాసులు, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి - వెలుగోడు

వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా గ్రామ, వార్డు వాలంటీర్లు గురువారం నిరసన తెలిపారు. గ్రామ, వార్డు వాలంటీర్లు వాహీద్, వెంకటేష్, సచిన్ నాయక్, బాలు, నవీన్, సుమారు 200 మంది కలిసి ఎంపీడీవో కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం తహసిల్దార్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పీర్ల పండుగ జరుపుకోండి

ప్రజాశక్తి -ప్యాపిలి

పీర్ల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని గొడవలు అల్లర్లకు దిగితే కఠిగి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీరాములు పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో పీర్ల చావడి నిర్వాహకులతో గురువారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పీర్ల ఊరేగింపులో గాని, గుండం వద్ద అలావ్ తొక్కే విషయంలో గాని ఘర్షణలు గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మాదన్న, ముజావర్లు పాల్గొన్నారు.

ఆర్టిసి గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-డోన్

ఆర్టీసీ ఉద్యోగులు గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలని డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శశి భూషణ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రతి నెల మూడో శుక్రవారం ఉంటుందని మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఏర్పాటు చేశామని ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్కు తెలియజేస్తామని తెలిపారు.

హక్కుల కోసం 'చలో హైదరాబాద్'

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఆగస్టు రెండో వారంలో జరిగే విశ్వరూప మహాసభకు మాదిగలను సన్నద్ధం చేయడానికి నియోజకవర్గాల వారీగా పర్యటన చేస్తూ మాదిగలు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలని ఎంఆర్పిఎస్ నాయకులు సుభాష్ చంద్ర పేర్కొన్నారు. గురువారం స్థానిక భరత్ కాంప్లెక్స్ నందు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ప్రేమ రాజు, విజ్జి మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మాదిగలకు బిజెపి ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, లేదంటే హైదరాబాద్ నగరాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులునాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటు పడి..

- బాడుగకు కార్లు తీసుకొని తాకట్టు పెట్టిన వ్యక్తి
- అరెస్ట్ చేసి 8 కార్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూర్ పట్టణానికి చెందిన సయ్యద్ జావిద్ భాష జల్సాలకు అలవాటు పడి పక్కదారులు తొక్కాడు. కార్లు బాడుగకు తీసుకుని వాటిని ఇతరుల వద్ద తనవిగా నమ్మించి కుదువపెట్టాడు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు అతని అరెస్టు చేసి 8 కార్లు స్వాధీనం చేసుకున్నాడు. వివరాలు.. సయ్యద్ జావిద్ భాష నందికొట్కూరులో పలు కార్ల ఓనర్ల దగ్గర నుంచి వాటిని అద్దెకు తీసుకొని వాటిని కర్నూలులో కుదవపెట్టి రూ. 15 లక్షలు తీసుకుని ఐపిఎల్ క్రికెట్ బెట్టింగు ఆడాడు. మొత్తం 8 కార్లు తీసుకుని కుదువపెట్టాడు. గత కొన్ని రోజుల నుండి తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. దీంతో అనుమానం వచ్చిన కారు అద్దెకు ఇచ్చిన అల్లంపల్లి గోపాల్ శెట్టి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది సాయంతో మార్కెట్ యార్డ్ వద్ద అతనిని అరెస్టు చేసి 8 కార్లను స్వాధీనం చేసుకోని సీజ్ చేశారు. కేసును చేధించడంలో ముఖ్యపాత్ర పోషించిన సిఐ ఒ.విజయభాస్కర్, ఎస్సై ఎన్వి రమణ, హెచ్సి బివి రమణ, పోలీస్ కానిస్టేబుల్ చెన్నయ్య, నాగార్జున, పురుషోత్తం రెడ్డి, శివ, హోంగార్డు పరుశురాంలను ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు అభినందించారు.




కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి : వ్యకాసం

ప్రజాశక్తి - పగిడ్యాల

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన కూలీల వేతనాలు తక్షణమే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వనములపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన పనులకు 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలని చట్టం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. కూలీల వేతనాలు దాదాపు 7 వారాల నుంచి మంజూరు చేయకపోవడం విచారకర మన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగస్తులకు, ప్రజా ప్రతినిధులకు ప్రతినెల 1వ తేదీన జీతాలు మంజూరు చేస్తారని రెక్కాడితే డొక్కాడని నిరుపేద కూలీలకు నెలల కొద్ది వేతనాలు ఎందుకు మంజూరు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి పి పకీర్ సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు కే భాస్కర్ రెడ్డి, పి గోపాలకృష్ణ , జయరాముడు, తిక్క స్వామి, రమణ, నాగరాజు, నాగన్న, పద్మావతి, సుజాత ఉపాధి కూలీలు పాల్గొన్నారు.


మహాసభ కరపత్రాలను విడుదల చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పిఎన్ఎం మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆగస్టు 13, 14, 15 తేదీల్లో నంద్యాల పట్టణంలో జరుగుతున్న ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను కళాకారులు, కవులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కోయలకొండ నాగరాజు, జిల్లా నాయకులు డాలు వెంకటేశ్వర్లు, జోసెఫ్ చంద్రశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నంలు కోరారు. గురువారం ప్రజానాట్యమండలి జిల్లా మహాసభల కరపత్రాలను స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాదం పడగ విప్పి పరిపాలిస్తున్న ఈ కాలంలో మనిషిలోని మంచితనానికి విలువ ఇవ్వాలని శ్రమను గౌరవించాలని, తెలుగునాట మరోసారి సాంస్కృతిక పునర్వికాసం కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు ఏ. రణధీర్,ఎన్ స్వాములు, డి రామ్ నాయక్, జి. నాగేశ్వరరావు, మాల మహానాడు నాయకులు పాతకోట రమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లు ప్రసాద్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలను వైసిపి తప్పుదోవ పట్టిస్తోంది : టిడిపి


ప్రజాశక్తి - చాగలమర్రి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు ప్రెస్ మీట్లు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎంఎస్ అన్సర్ బాష పేర్కొన్నారు. గురువారం చాగలమర్రిలోని కొలిమి మాబు షరీఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపికి రోజురోజుకు పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి నేతలు విమర్శలు చేస్తున్నారన్నారు. చాగలమర్రిని ఎవరు సర్పంచ్గా ఉన్నప్పుడు అభివృద్ధి చేశారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమి మాబు షరీఫ్, నంద్యాల నియోజకవర్గం బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్, రాష్ట్ర టి ఎన్టియుసి కార్యదర్శి గుత్తి నరసింహుడు, వార్డు సభ్యులు మౌలాలి, పట్టణ ఉపాధ్యక్షుడు ముల్లా షాబుల్, టిడిపి ప్రచార కార్యదర్శి ముల్లా గఫర్, క్లస్టర్ ఇంచార్జి ముల్లా అజీమ్, ఆకుల ఇర్షాద్ ,టిడిపి ప్రధాన కార్య దర్శి హనీప్, భాస్కర్ రెడ్డి, టైలర్ ఖాదర్, జట్టి నాగరాజు, గాంధీ, లడ్డు ఖాధర్, బాషబషీర్, ఓబులేష్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-డోన్

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరాఖాస్తు చేసుకోవాలని డోన్ ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్. షంషాద్ బేగం తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయాల పోస్టులకు, అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి అర్హులైన స్త్రీ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు డోన్ ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ఇంటి దగ్గరికే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూరు

సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని 12వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం సురక్ష పథకం ద్వారా 11 రకాల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా, వైస్ చైర్మన్ రాజగోపాల్, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు, వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికే సాధ్యమైందని ఎంపీపీ కమలాపురం రేగటి రాజశేఖర్ రెడ్డి, కమలాపురం గ్రామ సర్పంచ్ రేగటి. అర్జున్రెడ్డిలు అన్నారు. మండలంలోని కమలాపురం,ధర్మవరం గ్రామాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం వివిధ రకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపిడివో శ్రీనివాసులు, ఈఓఆర్డి వరప్రసాద రావు, ఎంపిడివో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సుధీర్, హౌసింగ్ ఏఈ నాగభూషణం, ఆర్డబ్ల్యుఎస్ ఎఈఈ సతీష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే డోన్లోని 15,16వ సచివాలయాల్లో నిర్వహించిన జగన్న సురక్ష క్యాంపులో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ హాజరై మాట్లాడారు. వైస్ చైర్మన్ కె హరికిషన్, కౌన్సిలర్లు వెంకటరాముడు, సుంకన్న, విమల, మీనాక్షి ,ఆర్ట్.రమణ, కోఆప్షన్ సభ్యులు కుమ్మరి రాజు, పాల్గొన్నారు. **వెలుగోడు:** వెలుగోడు సచివాలయం-2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎటువంటి సర్వీస్ చార్జీలు లేకుండా జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ధృవీకరణ పత్రాలను అందిస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్ తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ రమేష్, గ్రామ సర్పంచ్ వేల్పుల జయపాల్,జేపీటీసీ అమిరున్ బీ, జడ్పిటీసీ కో ఆప్షన్ సులేమాన్, మండల ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరులోని 11వ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, సచివాలయ జె.సి.యస్ కన్వీనర్ అబూబక్కర్ , కౌన్సిలర్ లు కొండ్రెడ్డి విజయమ్మ , చింతా లక్ష్మిదేవి, పాల్గొని ధృవపత్రాలను అందజేశారు. **చాగలమర్రి:** పెద్ద వంగలి, మల్లివేముల సచివాలయం వద్ద ఆ గ్రామాల సచివాలయాల సర్పంచులు బంగారు షరీఫ్, ఈదుల సరోజమ్మ, ఈదుల దస్తగిరి రెడ్డి లక్కిరెడ్డి శ్రీలత లక్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో మొహమ్మద్ దౌల, మండల విస్తరణ అధికారి సుదర్శన్ రావు పర్యవేక్షణలో నిర్వహించారు. 590 మందికి వివిధ రకాల సేవా పత్రాలను అధికారులు, సర్పంచ్లు అందజేశారు. **పాములపాడు :** మండలంలోని చెలిమిల్ల గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ, తాసిల్దార్ రత్న రాధిక పాల్గొన్నారు. వివిధ రకాల సర్టిఫికెట్లను సర్పంచ్ చంద్రారెడ్డి, ఎంపిటిసి సురేష్, ఎంపీడీవో, తాసిల్దార్ పంపిణీ చేశారు. ఇఒఆర్డి శ్రీనివాస్ నాయుడు, ఏవో పనిశ్వర్ రెడ్డి, ఎంఈవో బాలాజీ నాయక్, ఏపీవో విమలమ్మ, వైసిపి నాయకులు రమణారెడ్డి, జూటూరు మధు, కో ఆప్షన్ నెంబర్ ముతుజావలి, అంబయ్య, ఉపేంద్ర, శివలింగం పాల్గొన్నారు. **పగిడ్యాల :** మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో సచివాలయం 1 పరిధిలో సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి అధ్యక్షతన జగనన్న సురక్ష నిర్వహించారు. సర్పంచు కూరాకుల రాజేశ్వరి, ఎంపిడిఓ వెంకట రమణ, తహశీల్దార్ భారతిలు ధ్రువపత్రాలను అందజేశారు. ఈఓఆర్డి నాగేంద్రయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. **మిడుతూరు :** నాగలూటీ గ్రామంలో 594 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను సర్పంచి ఉషారాణి అందజేశారు. ఎంపిడిఒ నాగ శేషాచల రెడ్డి, తహసిల్దార్ ప్రకాష్ బాబు, ఈఓ ఆర్ డిఫక్రుధీన్, ఏఓ పిర్ నాయక్, నబీ రసూల్, సింగిల్ విండో చెర్మన్ టీ నాగతొలసిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాల్లారెడ్డి, టీ సర్వేశ్వర రెడ్డి, టీ రాభూపల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. **బేతంచెర్ల:** నగర పంచాయతీలోని ఐదు, ఆరు వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డిలు పాల్గొని ధృవపత్రాలను అందజేశారు. సింగిల్ విండో అధ్యక్షుడు రుద్రవరం నారాయణ, తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, చంద్రశేఖర్, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళి కృష్ణ, నాగరాజు వైస్ కాజా, కౌన్సిలర్లు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** మండలంలోని కొక్కెరంచ గ్రామంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అధికారి రఘురాం, జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి పాల్గొని సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, వైస్ ఎంపీపీ సింగారం రంగా, తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లి గ్రామ సచివాలయం-2 పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


మిడుతూరు : ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు


కొత్తపల్లి : ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్


పాములపాడు : ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు